RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



## ఎప్పటికప్పుడు కేంద్రంతో సమన్వయం

హైదరాబాద్: ఇరాన్, గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. "ఆయా దేశాల పరిధిలో ఉన్న తెలుగు ప్రజలు భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలు పాటించాలి. అత్యవసర పరిస్థితులు ఎదుర్కొనే వారిని సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్రంతో సమన్వయం చేసుకుంటుంది. ఇరాన్, గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తోంది. వారి భద్రత కోసం కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర అధికారులు సమన్వయం చేసుకుని కావాల్సిన చర్యలు తీసుకోవాలి. భారత ఎంబసీ, కాన్సులేట్‌తోనూ సంప్రదింపులు జరపాలి. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం" అని సీఎం తెలిపారు.

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :165 | సోమవారం 02 మార్చి 2026 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in



# అమెరికా దాడుల్లో ఖమేనీ మృతి

- యుద్ధం తొలి రోజే ఇరాన్ సుప్రీం నేత మరణం
- 40 మంది అత్యున్నత సైనికాధికారులు కూడా
- ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై ఇరాన్ భీకర ప్రతీకార దాడులు
- విమానాశ్రయాలు, బుర్జ్ ఖలీఫా సహా పలు భవనాలకు నష్టం
- ఆయా దేశాల్లో పలువురి మరణం.. గాయాలు
- నిలిచిపోయిన విమానాలు.. చిక్కుకుపోయిన వేల మంది
- ఇరాన్ దాడి చేసిన నౌకలో భారతీయులు

**అమెరికా యుద్ధ నౌకపై క్షిపణులు పేల్చామన్న ఐఆర్‌జీసీ ఖమేనీ వారసుడి ఎన్నిక నేడో రేపో.. హత్యపై ప్రపంచవ్యాప్తంగా పలుచోట్ల నిరసనలు దుబాయ్**

ఇప్పటిదాకా మృతులు, గాయపడినవారు

| దేశం | మృతులు | గాయపడినవారు |
|---|---|---|
| ఇరాన్ | 201 | 747 |
| ఇజ్రాయెల్ | 10 | 120 |
| అమెరికా | 3 | 5 |
| ఇరాక్ | 2 | 5 |
| కువైట్ | 1 | 32 |
| బహ్రెయిన్ | - | 4 |
| ఖతార్ | - | 16 |
| యూఏఈ | 3 | 58 |
| ఒమన్ | - | 5 |

ఇజ్రాయెల్, గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై శనివారం రాత్రి ఇరాన్ విరుచుకుపడింది. బహ్రెయిన్, కువైట్, ఖతార్‌లలోని స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. డజన్లకొద్దీ క్షిపణులను, వందలకొద్దీ డ్రోన్లను ఇరాన్ ప్రయోగించిందని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. -2లో

## కొత్త నాయకత్వంతో చర్చలకు సిద్ధం: ట్రంప్

వాషింగ్టన్: ఇరాన్ కొత్త నాయకత్వం తనతో చర్చలను కోరుకుంటోందని, దానికి తాను సిద్ధంగా ఉన్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. 'వారు చర్చలను కోరుకుంటున్నారు. నేను అంగీకరించా. వారితో మాట్లాడతా. ఈ పనిని వారు త్వరగా చేయాలి' అని ట్రంప్ పేర్కొన్నారు. చర్చలు ఎప్పుడు జరుగుతాయన్న అంశాన్ని ఆయన వెల్లడించలేదు. ”





-2లో

### 42 శాతం బిసి రిజర్వేషన్

## న్యాయమైన డిమాండ్.

బీసీ రిజర్వేషన్ తో ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా దోహదం.

ఖమ్మం బీసీ సదస్సులో ప్రొఫెసర్ కోదండరాం వ్యాఖ్యలు.

### బుద్ధవనం చేరుకున్న

## దమ్మయాత్ర

ఎమ్మెల్యే జైవీర్‌తో కలిసి ఘనంగా స్వాగతం పలికిన మల్లేపల్లి లక్ష్మయ్య.



-2లో

## రియల్ ఎస్టేట్ కోసమే పేదల ఇళ్ల కూల్చివేత



-2లో

రేవంత్ సర్కార్‌ది ప్రజా ప్రభుత్వం కాదు ప్రజా వ్యతిరేక ప్రభుత్వం.

కోర్టు ఆదేశాలు బేఖాతరు.. 4000 మంది పోలీసులతో పేదల గుడిసెలపై దౌర్జన్యం.

మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ధ్వజం.

# రాష్ట్రంలో కాంగ్రెస్ బుల్డోజర్ రాజ్యం

**మూసీ పరీవాహకంలో పాదయాత్ర**

**గంధంగూడలో కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేస్తున్న కేటీఆర్**



బండ్లగూడ:రాష్ట్రంలో కాంగ్రెస్ బుల్డోజర్ రాజ్యాన్ని నడుపుతోంది. ఇళ్లను కూల్చడం, భూములను అమ్మడం, రియల్ ఎస్టేట్ దందా చేయడం... ఇదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిపాలన" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. "రెండేళ్లు మీ ఇళ్లు, భూములను కాపాడుకోండి. భారాస ప్రభుత్వం వచ్చాక వాటిని ముట్టుకోకుండా చూసుకునే బాధ్యత మాది" అంటూ మూసీ ప్రభావిత ప్రాంతాల్లోని బాధితులకు హామీ ఇచ్చారు. ఆదివారం నగరంలోని హైదర్షాకోట్, బండ్లగూడజాగీర్ డివిజన్ల పరిధిలోని మూసీ ప్రభావిత ప్రాంతంలో భారాస రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పి.కార్తీక్‌రెడ్డి, మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులతో కలిసి ఆయన మూసీ దండిమార్చ్ పేరిట మూడున్నర కిలోమీటర్ల మేర నాలుగు గంటలపాటు పాదయాత్ర చేశారు. 'సేవ్ మూసీ.. సేవ్ హోమ్స్' నినాదంతో ఉదయం 10 గంటలకు మొదలైన యాత్ర మధ్యాహ్నం 2గంటల వరకు కొనసాగింది. తొలుత గంధంగూడలోని విఘ్నేశ్వరకాలనీ, హైదర్షాకోట్, బండ్లగూడజాగీర్‌లోని మధుపార్క్ రిడ్జ్ అపార్టుమెంటు వాసులతో భేటీ అయ్యారు. గంధంగూడలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహ సముదాయంలో నివాసముంటున్న వారితోనూ మాట్లాడారు. అనంతరం హైదర్షాకోట్‌లోని కేంద్రీయ విహార్, మధుపార్క్ రిడ్జ్ వద్ద నిర్వహించిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. "భారాస హయాంలో మూసీ సుందరీకరణలో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా మేం ఉప్పల్ భగాయత్, నాగోల్, ఎల్బీనగర్ ప్రాంతాల్లో 5 కి.మీ. మేర సుందరీకరణ చేసినా... ఎక్కడా ఒక్క ఇంటిని కూల్చలేదు. రూ.3,666 కోట్లతో ఎస్టీపీలను నిర్మించాం. రూ.16 వేల కోట్ల అంచనాతో ఒక్క ఇల్లు పోకుండా మూసీ సుందరీకరణ చేయడానికి డీపీఆర్‌ను సైతం సిద్ధం చేసిపెట్టాం. రేవంత్‌రెడ్డి వచ్చాక రూ.1.50 లక్షల కోట్ల దోపిడీ కోసం వేల మంది పేదల ఇళ్లను ధ్వంసం చేస్తూ కొత్త స్కాంకు తెరలేపారు.

# రియల్ ఎస్టేట్ కోసమే పేదల ఇళ్ల కూల్చివేత

**ఖమ్మం, మార్చ్ 01.మన సాక్షి:-**



రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా వెలుగుమట్ల ప్రాంతంలో ఆశ్రయం కోల్పోయిన భూదాన బాధితులను ఆయన పరామర్శించారు. న్యాయస్థానం ఆదేశాలను ఖాతరు చేయకుండా తెల్లవారుజామున భారీ బలగాలతో చిన్నారులు, వృద్ధులు అని చూడకుండా పేదలను వీధిన పడేయడం దారుణమని మండిపడ్డారు. బాధితులందరికీ అక్కడే నివాస స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులు తమ గోడును రామచంద్రరావు ముందు వెళ్లబోసుకున్నారు. గత వారం రోజుల నుంచి ఖమ్మంలో భూదాన యజ్ఞ సంస్థ నిర్వాసితుల ఆక్రందన యావత్తు తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల ప్రాంతంలోని భూ కొలత సంఖ్య నూట నలభై ఏడు, నూట నలభై ఎనిమిది, నూట నలభై తొమ్మిది భూముల్లో గత పదిహేను సంవత్సరాలుగా దాదాపు ఆరు వందల పేద కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. పద్దెనిమిది వందల మందికి పైగా నిరుపేదలు కూలి పనులు చేసుకుంటూ పైసా పైసా కూడబెట్టుకుని వంద గజాల చొప్పున స్థలాన్ని ఏర్పాటు చేసుకుని చిన్నపాటి గుడిసెలు నిర్మించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస కనికరం లేకుండా ఆ ఇళ్లను నేలమట్టం చేసిందని రామచంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత న్యాయస్థానం యథాతథ స్థితి కొనసాగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆ ఆదేశాలను ఏమాత్రం ఖాతరు చేయలేదని ఆరోపించారు. ఆ పత్రాలు అసలైనవి కావని కుంటి సాకులు చెబుతూ పేదల ఇళ్లపై భారీ యంత్రాలను ప్రయోగించారని మండిపడ్డారు.

అనంతరం ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవనంలో తలదాచుకున్న బాధిత కుటుంబాలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పరామర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో గునపం పట్టుకుని ఏ ఇల్లు కనిపిస్తే ఆ ఇల్లు కూలగొడుతున్నారని రామచంద్రరావు దుయ్యబట్టారు. ఇది ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం ఏమాత్రం కాదని, పూర్తిగా ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, జిల్లా ఇంచార్జ్ బద్ద మహిపాల్ రెడ్డి, నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ఉప్పర్ల శారద, గల్లా సత్యనారాయణ , శీలం పాపారావు, దొంగల సత్యనారాయణ, మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, వీరవల్లి రాజేష్, బండారు నరేష్, నున్న రవికుమార్, విజయరాజు, దొడ్డ అరుణ, రజినీ రెడ్డి, కుమిలి శ్రీనివాస్, రవి రాథోడ్, శ్యామ్ రాథోడ్, ఏలూరి నాగేశ్వరరావు, నీరుకొండ ఉషారాణి, పమ్మి అనిత కందుల శ్రీకృష్ణ, మందా సరస్వతి, శ్రీ రామనేని మనీ , నకిరేకంటి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బిసి రిజర్వేషన్ న్యాయమైన డిమాండ్.

**ఖమ్మం, మార్చ్ 01.మన సాక్షి:-**




ఖమ్మం, తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం కమిటీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని స్థానిక టీటీడీసీ భవన్లో జరిగిన బీసీ సదస్సుకు తెలంగాణ జన సమితి పార్టీ అధినేత ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు వారితో పాటు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ కూడా హాజరయ్యారు . ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ అనేది న్యాయమైన డిమాండ్ అని ఎక్కువ జనాభా కలిగి వెనుకబడినటువంటి బీసీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా , సామాజికంగా , రాజకీయంగా , అభివృద్ధి చెందటానికి బీసీ రిజర్వేషన్ అనేది దోహదపడుతుందని అన్నారు . భారత రాజ్యాంగం ప్రతిపాదించినటువంటి ప్రజాస్వామ్యం ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం కానీ మెజారిటీగా ఉన్న వర్గాలు సామాజిక ఆర్థిక రంగాలలో పేర్కొని పోయిన అసమానతల కారణంగా ఇప్పటికీ చట్టసభల్లో పాలనలో న్యాయ సమ్మతమైన ప్రాతినిధ్యాన్ని పొందలేకపోయారని ఈ అన్యాయాన్ని సరిదిద్దే బాధ్యతను రాజ్యాంగం పాలకులకు ఇచ్చిందని గుర్తు చేశారు . కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ను 9వ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు . సమావేశ అనంతరం భూదాన్ భూమిని పరిశీలించటం జరిగింది . భూదాన్ బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి చర్చిస్తానని భూదాన్ బాధితులకు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా మాజీ అధ్యక్షులు కూరపాటి రంగరాజు , తెలంగాణ జన సమితి చిర్ర రవి , పార్టీ సీనియర్ నాయకులు నూనె భాస్కరరావు , ఫీట్ల స్వర్ణకుమార్ , షేక్ మహబూబ్ పాషా, కళాకారులు గాయకులు షేక్ ఫకృద్దీన్ , పమ్మి రవి , అడ్వకేట్ నజీమా , లోడంగి సత్యనారాయణ , నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు జగదీష్ , దేవల్ల నాగేశ్వరరావు , బీసీ ఫెడరేషన్ కులాల రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాషా , సంతోష్ , ముల్లంగి పద్మ, లక్ష్మణాచారి , జానీ బేగం , పోలూరి రాము , బీసీ సంఘాల నాయకులు మరియు వివిధ పార్టీల బీసీ నాయకులు పాల్గొన్నారు .

# బుద్ధవనం చేరుకున్న దమ్మయాత్ర

## ఎమ్మెల్యే జైవీర్ తో కలిసి ఘనంగా స్వాగతం పలికిన మల్లేపల్లి లక్ష్మయ్య.

**నాగార్జునసాగర్, మార్చి, 1, మన సాక్షి :**



గౌతమ బుద్ధుని శాంతి సందేశంతో ప్రజలను మేల్కొల్పుతూ సాగిన మూడవ దమ్మయాత్ర ఆదివారం సాయంత్రానికి బుద్ధవనం చేరుకుంది. దమ్మయాత్ర బుద్ధవనం చేరుకున్న సందర్భముగా స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మానస స్వర్ణ, వైస్ చైర్మన్ రాజా ప్రసాదులతో కలిసి బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య దమ్మయాత్ర బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. బంజారా నృత్యాలతో, కోలాటాలతో, ఒగ్గు కళాకారుల నృత్యాలతో, స్థానికులు, బౌద్ధ అభిమానులు అధిక సంఖ్యలో దమ్మయాత్ర బృందానికి అడుగు అడుగున పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 403 కిలోమీటర్లు పాదయాత్ర తో వచ్చిన థాయిలాండ్, భారతీయ బౌద్ధ భిక్షువులుకు బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో బుద్ధవనములోని అశోక ధర్మ చక్రం వద్ద బౌద్ధ భిక్షువుల పాదాలను కడిగారు. థాయిలాండ్ నుండి బౌద్ధ దమ్మయాత్ర ద్వారా తీసుకురాబడిన బుద్ధ ధాతువులను బుద్ధ వనం ప్రధాన ద్వారం నుండి స్థానిక శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మానస స్వర్ణ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, గగన్ మాలిక్ ఫౌండేషన్ అధ్యక్షులు గగన్ మాలిక్, సిద్ధార్థ లతో కలిసి బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య బుద్ధ ధాతువులను ఊరేగింపుగా తీసుకువచ్చి మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో సందర్శకుల సందర్శనార్థం అందుబాటులో ఉంచారు. మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిలను వెలిగించిన అనంతరం ధ్యానం చేశారు. ఈ సందర్భంగా బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ సంఘ థాయిలాండ్ అధ్యక్షులు పర సంగ్ సక్ కోవిడో ప్రధాన బౌద్ధ భిక్కు ఆధ్వర్యంలో థాయిలాండ్ భిక్షువులు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన భిక్షులతో సుమారు 403 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి బుద్ధవనం చేరుకున్నారన్నారు. థాయిలాండ్ రాజకుటుంబం నుండి మహా థాయ్ ఈ దమ్మయాత్రకు సహకారం అందించారని తెలిపారు. గగన్ మాలిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గగన్ మాలిక్ దమ్మయాత్రకు ప్రారంభం నుండి ముందుండి నడిపించారన్నారు. అక్షయ ఫౌండేషన్ అధ్యక్షులు సిద్ధార్థ హిట్టెంబరి, లతరాజా ఫౌండేషన్ అధ్యక్షులు కేకే రాజా దమ్మ యాత్ర విజయవంతం చేసేందుకు భాగస్వాములు అయ్యారని తెలిపారు బి ఎస్ ఐ తెలంగాణ అధ్యక్షులు పరంధాములు ఆధ్వర్యంలో బి ఎస్ ఐ సభ్యులు తెలంగాణలో కొనసాగిన దమ్మయాత్రకు సేవలు అందించారని అన్నారు. 29 రోజులు పాటు కొనసాగిన దమ్మయాత్రలో "సాతి" అనే శునకం బౌద్ధ బిక్షువులతో పాటు నడుస్తూ పాదయాత్రలో పాల్గొని ప్రత్యేకతను చాటుకుందన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధ వనం ఆర్ట్స్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్రావు, బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర, స్థానిక సీఐ శ్రీను నాయక్, ఎస్సై ముత్తయ్య, స్థానిక కౌన్సిలర్లు, బౌద్ధాభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఖమేనీ మృతి



అమెరికా, ఇజ్రాయెల్ అనుకున్నంత పనీ చేశాయి. రెండు దేశాలు సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. యుద్ధం ప్రారంభమైన తొలి రోజే ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని ఆయన కార్యాలయంపై దాడులు చేయడంతో ఖమేనీతోపాటు 40 మంది అత్యున్నత సైనికాధికారులు మృతి చెందారు. ఖమేనీ మృతిని ఆదివారం ఉదయం ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ ఇర్నా అధికారికంగా ప్రకటించింది. ఆ వార్త దావానలంలా వ్యాపించడంతో భారత్‌సహా ప్రపంచ వ్యాప్తంగా షియా ముస్లింలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. నిరసనల సందర్భంగా పాకిస్థాన్‌లోని కరాచీలో 10 మంది మృతి చెందారు. మరోవైపు ఇరాన్ తీవ్రంగా ప్రతీకార దాడులు చేసింది. దీంతో యుద్ధం మరింత విస్తరించింది. ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. విమానాశ్రయాలు, దుబాయ్‌లోని బుర్జ్ ఖలీఫాసహా పలు భవనాలకు నష్టం కలిగింది. ఇజ్రాయెల్‌లో 11 మంది చనిపోగా.. తమ సైనికులు ముగ్గురు మరణించారని అమెరికా ప్రకటించింది. గల్ఫ్‌లోని మరిన్ని చోట్లా మరణాలు సంభవించాయి. చాలా మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో భారతీయులూ ఉన్నారు. పశ్చిమాసియాలో ఆదివారమూ వందల విమానాలు రద్దయ్యాయి. భారత్ నుంచి దాదాపు 220 విమానాలు నిలిచిపోయాయి. దీంతో వేల మంది విమానాశ్రయాల్లోనే చిక్కుకుపోయారు. అమెరికా యుద్ధ నౌకపై క్షిపణులు పేల్చామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. మరోవైపు ఖమేనీ వారసుడి ఎన్నిక ఒకట్రెండు రోజుల్లో జరగనుంది. ఇరాన్ సైనిక బలగాల చీఫ్ ఆఫ్ స్టాఫ్.. అబ్దోల్‌రహీం మౌసావి, రక్షణ మంత్రి అజీజ్ నసీర్జాదే, భద్రతా సలహాదారు అలీ శంఖానీ తదితరులు అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన వారిలో ఉన్నారు. ఆదివారమూ ఇరాన్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. 9 ఇరాన్ చమురునౌకలను ముంచేశామని, నౌకాదళ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేశామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు.

# కౌన్సిలర్‌కు మాజీ ఎమ్మెల్యే సన్మానం

**మిర్యాలగూడ, మార్చి 01, మన సాక్షి:**



ఇటీవల జరిగిన మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో 24వ వార్డు కౌన్సిలర్‌గా ఘన విజయం సాధించిన తీరంశెట్టి సీతా-కోటేశ్వర రావుని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, 24వవార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా వార్డులోని డ్రైనేజీ, సిసి రోడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనలో చొరవ చూపి, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని కోరారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంలో కౌన్సిలర్ పాత్ర కీలకమని, పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వర రావు స్నేహితులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గాదే శ్రీనివాస రెడ్డి త్యాగం మార్గదర్శనీయం

**మిర్యాలగూడ, మార్చి 01, మన సాక్షి:**



ప్రజల హక్కుల కోసం నిరంతర పోరాటమే మార్గమని ఆదర్శంగా నిలిచిన వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. ఆదివారం శ్రీనివాస్ రెడ్డి 44వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద జరిగిన సభలో మాట్లాడి నారు. ఈ సందర్భంగా పట్టణంలో ఎర్రజెండాలతో ర్యాలీని శ్రీనివాస్ రెడ్డి స్తూపం వరకు నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ.. పేదలకు భూమి పంచాలనే న్యాయమైన డిమాండ్‌తో జరిగిన భూ పోరాటాల్లో భూస్వామ్య కాంగ్రెస్ గుండాల చేతిలో ప్రాణత్యాగం చేసిన గాదే శ్రీనివాసరెడ్డి త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ, ఆయన చూపిన పోరాట మార్గంలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేషన్న, గాదె శీనన్న సహచారిని సిపిఎం సీనియర్ నాయకురాలు గాదే పద్మమ్మ వారి కుమారుడు గాదె ప్రభాకర్ రెడ్డి, సిపిఎం వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమడాల పరుశురాములు, రొండి శ్రీను, చౌగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, నాయకులు పిల్లుట్ల సైదులు,పాదురి గోవర్ధన, కన్నకంటి రామకృష్ణ, కందుకూరి రమేష్ బాబు, కోడి రెక్క మల్లయ్య, వీరాచారి, పాల్వాయి రామ్ రెడ్డి, కరీం, దేశిరామ్, సైదా నాయక్, జగన్, క్రాంతి, వస్కులా సూర్యం, కరీమున్నిశ,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం..!



**వేములపల్లి,మార్చి 01, మన సాక్షి:**

నిరుపేదలు పస్తులు ఉండకూడదనే ఉద్దేశంతో ఆమనగల్లు గ్రామానికి చెందిన తాళ్ల వెంకటేశ్వర్లు టీవిటీ ఫౌండేషన్ కు శ్రీకారం చుట్టారు. ఎందరో అభాగ్యులకు అండగా నిలిచారు.గ్రామంలో నిరుపేదలు చనిపోతే దాహన సంస్కారాలు కోసం రూ:5000 వేల రూపాయలు అందించి బాసటగా నిలుస్తున్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో నిరుపేదలకు కూరగాయలు, ఆర్థిక సహాయాన్ని అందించి ప్రజల మన్ననలను పొందారు.అలాగే గ్రామ కోరికల మేరకు అమ్మ నాన్న జ్ఞాపకార్థం చదువుల నిలయం 25 లక్షల వ్యయంతో గ్రంథాలయాన్ని నిర్మించారు.ఆదివారం ఉదయం గ్రామంలో నిరుపేదలకు టివిటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరుకులను పంపిణీ చేశారు.అలాగే మద్దెబోయిన రామకృష్ణ జ్ఞాపకార్థంగా గ్రామంలో చదువుకునే పిల్లలకు ట్యూషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పిల్లలకు నోటు పుస్తకాలు పలకలు ,పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరుపేదలకు సహాయం చేయడం ఎంతో ఆనందం కలుగుతుందని అన్నారు. సేవ చేసే గుణం కొందరికే దక్కుతుందన్నారు. తల్లిదండ్రులను గౌరవించాలని పిల్లలకు సూచించారు. గ్రామంలో ట్యూషన్ కార్యక్రమాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్, వార్డు సభ్యులు ముండ్ల గంగయ్య, ముండ్ల కళ్యాణ్, చింతకాయల వీరేందర్, కోల సైదులు, మేక మాణిక్యం, కోటయ్య, నరసయ్య, రమేష్, టివిటి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**పెన్ పహాడ్ మార్చి 01,మన సాక్షి:**



మండలంలోని చెట్ల ముకుందాపురం గ్రామ పంచాయతీలో ఆదివారం ఉప్పల కోటమ్మ-సత్యనారాయణ, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇంటిని నిర్మాణపు పనులన్నీ పూర్తి చేసుకున్నారు. గృహప్రవేశం ప్రారంభించడానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన టిపిసిసి కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ , తూముల భుజంగరావు, చెట్ల ముకుందాపురం స్థానిక సర్పంచ్ పొనుగోటి నరేందర్ సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,

తెలంగాణ రేవంత్ సర్కార్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఆగస్టు 2025 నుండి ప్రారంభమై రాష్ట్రవ్యాప్తంగా 3.68 లక్షలు ఇళ్లను ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద కేటాయించిందన్నారు వారి యొక్క సొంత స్థలంలో అర్హులైన పేదవారికి కొత్త ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం క్రింద ఎంపికైన లబ్ధిదారులకు వారి గృహ అవసరాల కోసం 5,00,000 లక్షల రూపాయలను దశలవారీగా లబ్ధిదారుని అకౌంట్లో నిధులు జమ చేస్తుంది అన్నారు. ఇండ్ల నిర్మాణమునకు తక్కువ ధరలో ఇసుక, ఇటుక వంటివి మెటీరియల్స్ తో సహా అందించేలా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది అని అన్నారు ఇట్టి అవకాశాన్ని ఇల్లు లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల పథకమును సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుర్రం అమృత రెడ్డి, తంగేళ్లగూడెం సర్పంచి, పందుల వెంకటేశ్వర్లు, చిన్న సీతారాం తండ సర్పంచ్, బానోత్ చందూలాల్, మాజీ సర్పంచ్ వరకాల లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ గడ్డం రాజశేఖర్, ఉప్పల కృష్ణమూర్తి, యువ జన సంఘం నాయకులు , చన్న గాని సతీష్ , అనంతుల గోపాలకృష్ణ, వార్డ్ మెంబర్స్ వరికల్లా ప్రవీణ్, ధారావతు రవి, మొలుగురి నాగరాజు, కాంగ్రెస్ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు వాసా వెంకటయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## సింహవాహనంపై ఊరేగిన శ్రీగట్టు వెంకటేశ్వర స్వామి..!

**రామసముద్రం,మార్చి 01,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామ సముద్రం మండలంలోని చెంబకూరు గ్రామంలో గట్టుపై వెలసిన శ్రీ గట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామి వారు సింహ వాహనం పై భక్తులకు దర్శనమి చ్చారు. ఈ సందర్భంగా స్వామి వారిని పలు రకాల పుష్పాలతో అలంకరించి, విద్యుత్ కాంతుల నడుమ పురవీధులలో మేళతాళలతో,డప్పు వాయిద్యాల మధ్య బాణ సంచాలు కాలుస్తూ ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమాన్ని రాజుల కుటుంబీకులు నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా చంబకూరు బస్టాండ్ కేంద్రంలో అన్నదానం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు



**శంకర్‌పల్లి,మార్ఛ్ 01,మన సాక్షి:**

మరకత శివాలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు గత నెల విశాఖపట్నం పర్యటనలో భాగంగా స్వర్గీయ సీనియర్ సినీ నటుడు మల్లికార్జున రావు కుటుంబ సభ్యులకి మరకత శివాలయానికి ఆహ్వానించడం జరిగింది. గత నెలలో ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు ఆహ్వానం మేరకు ఆదివారం విశాఖపట్నం నుండి వచ్చి మరకత శివాలయాన్ని దర్శించుకున్న సీనియర్ నటుడు మల్లికార్జున రావు కుమారుడు శ్రీనివాస్ వారి కోడలు లలిత స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకం చేశారు. మరకత శివాలయంలో వీరికి ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి,కమిటీ సభ్యుడు హనుమంతు స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.

## మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం



**పటాన్చెరు, మార్ఛ్ 01,మన సాక్షి :**

పటాన్ చెరు మండలం కంచర్లగూడెం (భానూర్) గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారి దివ్య కళ్యాణాన్ని దర్శించుకొని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామస్థులు సుధాని ఘనంగా సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు ఆర్థిక చేయూత

**గుర్రంపోడు, మార్చి 01,మన సాక్షి:**



కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో తాను ఎప్పుడూ ముందుంటానని కుంభం ప్రశాంత్ రెడ్డి మరోసారి చాటుకున్నారు. నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల పరిధిలోని పిట్టల గూడెం గ్రామానికి చెందిన బుసిపాక యాదమ్మ- చంద్రయ్య దంపతులు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందారు. విషయం తెలుసుకున్న ప్రశాంత్ రెడ్డి ఆదివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి,మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం వారి తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం తన వంతు సహాయంగా రూ. 10,000/- నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు తిరందాసు అంజయ్య, పోలే రాకేష్, బైరు మల్లేష్, చింతరెడ్డి రవీందర్ రెడ్డి, కట్ట యాదయ్య, పోలే ఎల్లయ్య, మంటిపల్లి యాదయ్య, కట్ట హరికృష్ణ, కట్ట గోవర్ధన్, పోలే నరేష్, బొమ్ము ఆంజనేయులు, బుషిపాక మురళి, శంకర్ తదితరులు పాల్గొన్నారు. తమకు ఆపన్నహస్తం అందించిన ప్రశాంత్ రెడ్డికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## జ్ఞానానికి దిక్సూచి శంకరా చార్యులు..!

### వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్

### 5న విగ్రహావిష్కరణ.. హాజరుకానున్న మంత్రి

**జహీరాబాద్, మార్చి 01,మన సాక్షి**



సనాతన ధర్మ పరిరక్షణలో విశిష్ట స్థానం జగద్గురు ఆది ఆదిశంకరా చార్యులని భారతీయ ఆధ్యాత్మిక లోకంలో చిరస్థాయిగా నిలిచారని సంగారెడ్డి జిల్లా బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ తెలిపారు. అద్భుతమైన జ్ఞానం, తత్వచింతనతో అద్వైత వేదాంతాన్ని ప్రపంచానికి పరిచయం చేసి, "బ్రహ్మం ఒక్కటే సత్యం" అనే సిద్ధాంతాన్ని బోధించారని పేర్కొన్నారు. ఆశ్రమ ఆవరణంలో ఈ నెల 5న జరిగే దత్తగిరి మహారాజ్ అమర తిథి సందర్భంగా ఆది శంకరాచార్యుల విగ్రహావిష్కరణకు సంబంధించి గోడపత్రికను ఆదివారం ఆవిష్కరించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఆది శంకరాచార్యులకు సంబంధించిన 108 విగ్రహాలను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ హాజరుకానున్నారని వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, నాయకులు నీలా వెంకటేశం, నాగన్న పాటిల్, అంజన్న వైదిక పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య..!

### తెరాటిగూడెంలో విషాదం

**గుర్రంపోడు, మార్చి 01, మన సాక్షి:**



సాగు చేసిన పంట చేతికందక, పెరిగిన అప్పులు తీర్చే మార్గం లేక మనస్తాపంతో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని తెరాటిగూడెంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన కన్నెబోయిన గోవింద్ (55) కు స్వతహాగా మూడు ఎకరాల భూమి ఉంది. దీనికి తోడు మరో 7 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని, గత ఏడాది మొత్తం 10 ఎకరాల్లో పత్తి సాగు చేశాడు. అయితే, ఆశించిన మేర దిగుబడి రాకపోవడంతో పెట్టుబడి కోసం చేసిన అప్పులు సుమారు ₹8 లక్షలకు చేరుకున్నాయి. చేయూతనిచ్చే దిక్కులేక, ఆర్థిక ఇబ్బందులతో సతమతమైన గోవింద్, ఫిబ్రవరి 26న తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో ఆయన తుదిశ్వాస విడిచారు. మృతుడికి భార్య లక్ష్మమ్మ, ఇద్దరు కుమార్తెలు మరియు ఒక కుమారుడు ఉన్నారు. మృతుని తమ్ముడు కన్నెబోయిన రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. అన్నదాత మరణంతో తెరాటిగూడెం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి..!



**నల్లగొండ, మార్చి 01,మన సాక్షి:**

నల్లగొండ చత్రపతి శివాజీ మహారాజ్ వీరత్వానికి, పౌరుషానికి ప్రతీక అని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ మండలం రాములబండ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి వీర శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత కలసికట్టుగా గ్రామ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహ ఏర్పాటు స్థలదాత పల్లె సుగుణమ్మ, విగ్రహ దాత వంగాల కిరణ్ కుమార్ గౌడ్, చత్రపతి శివాజీ కమిటీని అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చామకూరి శంకర్ గౌడ్, బొబ్బలి ప్రకాష్ రెడ్డి,చత్రపతి శివాజీ కమిటీ చైర్మన్ గూడూరి ఉమారెడ్డి, వైస్ చైర్మన్ బొంత వెంకన్న,కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి, కోశాధికారి బొబ్బలి నరసింహారెడ్డి, వరికుప్పల రాజు, కృష్ణంరాజు,మహేష్, బొబ్బలి వెంకట్ రెడ్డి,పల్లె కృష్ణారెడ్డి, బొబ్బలి గణేష్ రెడ్డి, చామకూరి రామయ్య,మాజీ ఎంపిటిసి చిలక రాజు బిక్షం,బొబ్బలి గణేష్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వండర్ బుక్ ఆఫ్ రికార్డులోకి శంకర్‌పల్లి బృంద నృత్యం..!

**శంకర్‌పల్లి,మార్చి 01,మన సాక్షి:**



మానుకోట ప్రసాద్ రచించిన, ప్రముఖ గాయకుడు వందేమాతరం శ్రీనివాస్ గానం చేసిన రైతే రాజు, రైతుకు వందనం' నృత్యానికి వండర్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం లభించింది. శనివారం రాత్రి నగరంలోని ఎల్బీ స్టేడియంలో శ్రీ సాయి అలేఖ్య ఆర్ట్స్, వీవీకే విజన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శంకర్‌పల్లి పట్టణానికి చెందిన సంస్కృతి నృత్యాలయం గురువు అనుషా రెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులు చేసిన నృత్యానికి వరల్డ్ రికార్డు సొంతమైంది. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా ప్రతినిధి బింగి నరేందర్ గౌడ్.. శ్రీ సాయి అలేఖ్య ఆర్ట్స్ సంస్థ వ్యవస్థాపకురాలు సాయి అలేఖ్య, వీవీకే విజన్ సంస్థ ఎండీ విజయ్ కుమారు.. ఈ రికార్డును శ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చిన జీయర్ స్వామి మాట్లాడుతూ, పండించిన పంటను ప్రజలకు అందించడమే రైతుల లక్ష్యమని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా రైతులు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తారని అన్నారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది వెంకటేశ్వరి అధ్యక్షత వహించగా, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రైతులు రాజవర్ధన్ రెడ్డి, గాదె రాజశేఖర్, వెంకట్, వెంకట నరసమ్మ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లి పట్టణానికి చెందిన విద్యార్థినుల నృత్యాలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన వారిలో ఎం లిర్తిక రితన్య, గౌండ్ల రిత్విక, కనకంటి రుధాన్షి నారాయణ్, టీ మాన్వి, మాసగొని నిత్య, వై రియాన్షి, హర్షిత, ముత్యం మనుశ్రీ, సానికే అవంతిక ఉన్నారు.

## సూర్యాపేట జిల్లాలో సైబీరియన్ అందాలు..!

### 30 ఏళ్లుగా ఆతిథ్యం ఇస్తున్న కొత్తగూడెం చెరువు





**తుంగతుర్తి , మార్చి 01, మన సాక్షి :**

రష్యాలోని సైబీరియన్ కొంగలు సూర్యాపేట జిల్లాకు వలస పక్షులుగా చేరుతున్నాయి. ప్రతి ఏటా శీతాకాలం సమయంలో వలసలు వస్తుంటాయి. అదేవిధంగా ఈ ఏడాది కూడా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కొత్తగూడెం గ్రామంలోని చెరువుకు సైబీరియన్ కొంగలు వచ్చాయి. అంతో ఆ గ్రామం అందచందాలతో కలకలలాడుతుంది. గత 30 సంవత్సరాలుగా కొత్తగూడెం చెరువుకు సైబీరియన్ కొంగలు ప్రతి ఏటా వచ్చి వెళ్తుంటాయి. దాంతో ఆ గ్రామం సుభిక్షంగా ఉంటుందని ప్రజల నమ్మకం. సైబీరియన్ కొంగలు రావడం వల్ల వడగాలులు, వడగళ్ల వర్షాలు కూడా పడవని ఇక్కడి రైతులు నమ్ముతున్నారు. జూన్ మాసంలో తిరిగి ఈ వలస పక్షులు వెళుతుంటాయి. ఈ పక్షులను చూసేందుకు గ్రామస్తులు ప్రతిరోజు చెరువు సమీపం కు వచ్చి వెళ్తుంటారు. గ్రామ సర్పంచ్ రవి, హైదరాబాద్ కు చెందిన పక్షి ప్రేమికుడు మహేష్ మాట్లాడుతూ కొత్తగూడెం గ్రామంలో పర్యావరణం చాలా చక్కగా ఉందని, సైబీరియన్ నుంచి కొంగలు ప్రతి ఏటా వలస రావడం మంచిదని పేర్కొంటున్నారు. మా గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ పేర్కొంటున్నారు. సైబీరియా నుంచి వలస కొంగలు రావడం వల్ల గ్రామం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు.

## అగ్నిప్రమాదంలో గడ్డివామి దగ్ధం..!

**రామసముద్రం,పిబ్రవరి 28,మన సాక్షి:**

పుంగనూరు అగ్నిమాపక కేంద్ర పరిధిలోని రామసముద్రం బెంగళూరు రోడ్డులోని (ఆంజనేయ స్వామి కాలనీకి )శనివారం రాత్రి 9 గంటలకు అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు సిబ్బంది తో కలిసి ప్రమాదం జరిగిన ప్రదేశానికి1/2కిలోమీటర్లు రహదారి లేక సిబ్బంది తో వెళ్లి కె గంగాధర్ తండ్రి గోవింద్ కు చెందిన వరి గడ్డి వామి అక్కడి పురప్రజలు సహాయంతో మంటలను పూర్తిగా అదుపుచేసి, ప్రమాద వివరములు సేకరించుకుని యజమాని గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం వలన ప్రమాదం జరిగినట్లు యజమాని తెలియజేసారు, సుమారు 25,000 వేల రూపాయలు వరకు ఉండొచ్చు, ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ వేసవి కాలంలో జాగ్రత్తగా ఉండాలని దూమపాణం సేవించే వారు వారి అజాగ్రత వల్ల తీవ్ర నష్టం అవుతుందన్నారు. ఈ అగ్నిప్రమాదము నందు ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు సిబ్బంది పాల్గొన్నారు



# ఘనంగా అమ్మవారికి లక్ష కుంకుమార్చన

**వేములపల్లి,మార్చి 01,మన సాక్షి:**



వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో ఉన్న ప్రాచీన క్షేత్రం శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం జాతర తొలి రోజు కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతరలో భాగంగా మొదటి రోజు ఉదయం 10 గంటలకు శాస్త్రోక్తంగా గణపతి ప్రార్థనతో పూజా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం పంచామృత రుద్రాభిషేకం, అమ్మవారికి లక్ష కుంకుమార్చన, అష్టోత్తర శతనామ పూజలు, మంగళ నీరాజన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. వేద మంత్రోచ్చారణల మధ్య పూజలు సాగుతుండగా ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో మార్మోగింది. ఈ పూజా కార్యక్రమాలను వేద పండితులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతర తొలి రోజున నలుమూలల గ్రామాల నుంచి వచ్చిన మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం. సుమారు 300 మందికి పైగా భక్తులు ఈ పవిత్ర పూజల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. లక్ష కుంకుమార్చన పూజలో పాల్గొనడం వల్ల సౌభాగ్యం, శాంతి, సకల శుభాలు కలుగుతాయనే విశ్వాసంతో మహిళలు ప్రత్యేక భక్తితో పూజలు నిర్వహించారు.

పూజా కార్యక్రమాల అనంతరం దేవాలయ కమిటీ చైర్మన్ బ్రహ్మదేవ విద్యాసాగర్, గ్రామ సర్పంచ్ పిల్లల సందీప్ ఆధ్వర్యంలో అన్నదాతల సహకారంతో ఘనంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదానంలో పాల్గొన్న భక్తులు ప్రసాద స్వీకరణతో ఆనందం వ్యక్తం చేశారు. ఐదు రోజుల పాటు కొనసాగనున్న ఈ జాతరలో భాగంగా ప్రతిరోజూ వివిధ పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. భక్తి, ఐక్యత, సంప్రదాయాల ప్రతీకగా నిలిచే ఈ జాతర ఆమనగల్లు గ్రామానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చిందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిగూడెం సర్పంచ్ ఎలికట్టి భరత్ ఉప సర్పంచ్ శాలెం రాజు వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుంచి వార్డు మెంబర్లకు ఓరియంటేషన్ శిక్షణ

**శాలిగౌరారం,మార్చి 01,మన సాక్షి:**

ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయితీ వార్డు మెంబర్లకు శాలిగౌరారంలోని స్త్రీశక్తి భవనం లో మొదటి బ్యాచ్ లో భాగంగా రేపటి నుంచి ఈ నెల 7 వరకు ఓరియంటేషన్ శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి తెలిపారు. అడ్లూర్, నూలగడ్డ కొత్తపల్లి, బండమీదిగూడెం , శాలిలింగోటం, జాలోనిగూడెం, రామగిరి, ఆకారం, శాలిగౌరారం, తక్కళ్లపహాడ్, తిరుమలరాయినిగూడెం, ఊట్కూరు,వల్లాల గ్రామాలలోని వార్డు మెంబర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. రెండవ బ్యాచ్ కు ఈ నెల 9 నుంచి 13 వరకు అంబారిపేట, చిత్తలూరు, గురజాల, ఇటుకులపహాడ్, మనిమద్దె, మాదారం, రామంజపురం, భైరవనిబండ, తుడిమిడి, ఉప్పలంచ, వంగమర్తి, పెర్కకొండారం గ్రామ వార్డు మెంబర్లకు శిక్షణ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జ్యోతి లక్ష్మి తెలిపారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



**శాలిగౌరారం,మార్చి 01,మన సాక్షి:**

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి అన్నారు. మండలం లోని గురజాల గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా, 3వ వార్డులో సీసీ రోడ్డు గ్రామ సర్పంచ్ ఎర్ర రోజా సుధాకర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, నాయకులు చామల జైపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ ననుబోతు అంజయ్య,పిఆర్ డిఈ కొండయ్య, ఏఈ భరత్ చంద్ర, సీనియర్ నాయకులు చింత ధనుంజయ్, బొమ్మగాని రవి,బోడ అరుణ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోక సాయికుమార్, ఉప సర్పంచ్ ముత్యాల ఉపేందర్,కోక ముత్తయ్య, కోక శ్రీనివాస్,వార్డు మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్ రీడర్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి



**సూర్యాపేట,మార్చి 01,మన సాక్షి:**

సూర్యాపేట డివిజన్ కు చెందిన విద్యుత్ మీటర్ రీడర్ కార్మిక సంఘం కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం విద్యుత్ సర్కిల్ ఆఫీసు ముందు ఆదివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ నాగేశ్వర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మీటర్ రీడర్స్ గత 20 సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో సేవలందిస్తున్నారని తెలిపారు. తమ సమస్యను గతంలో అధికారులకు,ప్రజాప్రతినిధులకు నాయకులకు అనేక సార్లు వినతి పత్రాలు ఇచ్చిన వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో మార్చి 1 నుండి మీటర్ రీడింగ్ పనులను నిలిపివేసి సోమవారం హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద జరగబోయే ధర్నా విజయవంతం చేయాలని విద్యుత్ మీటర్ రీడర్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బోయిల్లా విద్యాసాగర్, మహేష్, ప్రవీణ్,మద్దెల సాయిగౌడ్, చిలుక శ్యామ్, అభినవ్, విష్ణు, మహమ్మద్, షఫీ, శ్రీకాంత్, పాల్వాయి సతీష్, నవీన్, సురేందర్,వెంకటేశ్వర్లు, భార్గవ్, గణేష్, శివాజీ, పృద్వి, శరత్, సందీప్, ఆంజనేయులు, మహేష్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల ఆశయాలను కొనసాగించాలి

**గరిడేపల్లి,మార్చి 01,మన సాక్షి:**



గరిడేపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరులకు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గరిడేపల్లి జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30 ఏళ్ళు సుదీర్ఘ అలుపెరగని ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటంతో ఎంతోమంది మాదిగ అమరులు అసువులు భాషారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద పిట్ట పున్నయ్య మాదిగ అమరులకు పూలమాలవేసి, కొబ్బరికాయ కొట్టి, అమరుల ఆత్మ శాంతి కొరకు మౌనం పాటించి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న మాదిగ,ఎంజెఎఫ్ అధ్యక్షులు బరిగల విజయకుమార్ మాదిగ,అప్పన్నపేట గ్రామ ఉపాధ్యక్షులు రామకృష్ణ, గ్రామ అధ్యక్షులు పిట్ట వెంకటేష్,గరిడేపల్లి ఎమ్మార్పీఎస్ సభ్యులు మచ్చ వేణు, మచ్చ సురేష్, బొజ్జ వెంకటేష్, నందిపాటి రవి, పిట్ట నాగరాజు,కొత్తపల్లి పవన్, పిట్ట గోపి, మచ్చఆదాం, పిట్ట రేవంత్, పిట్ట చిట్టిబాబు, ఆలంపల్లి శేఖర్, పిట్టనాగేంద్రబాబు,ఇర్మియ ,సిద్దు, చందాల సైదులు మొదలైన వారు పాల్గొన్నారు.

## అమరవీరుల సంస్కరణ దినోత్సవం

**తుంగతుర్తి,మార్చి 01, మన సాక్షి:**



తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండలంలో ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్య సాధనలో అసులుబాసిన మాదిగ అమరవీరుల ఎమ్మార్పీఎస్ శాలిగౌరారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్. రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ కారుపాటి అంబేద్కర్ మాదిగ మండల సీనియర్ నాయకులు బట్ట శ్రీను మాదిగ ఎం ఈ ఎఫ్. మాజీ మండల అధ్యక్షులు మోలుగురి యాదగిరి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బాకీ వెంకటయ్య బట్ట లక్ష్మణ్ మాదిగ బట్ట రఘు మాదిగ దుప్పెల్లి శ్రీకాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉద్యోగుల పై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

**సూర్యాపేట,మార్చి 01,మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయులు ఉద్యోగులపై చిత్తశుద్ధితో ఉందని వారి ప్రతి సమస్యను పరిష్కరించదానికి ప్రత్యేక చర్యలు చేపడుతుందని ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి,ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్లో ఆత్మకూరు మండలం ఏపీకే తండా పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం వారు పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లాలో అత్యధిక మంది ఉపాధ్యాయులు ఉద్యోగులు కాంగ్రెస్ అభిమానులు ఉన్నారని ఇటీవల జరిగిన ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపులో వారంతా భాగస్వాములయ్యారని అన్నారు. ప్రభుత్వంతో ఉన్నతాధికారులతో మాట్లాడి సూర్యాపేట జిల్లా కేంద్రంలో పిఆర్టియు భవనం నిర్మాణానికి స్థలాన్ని కేటాయించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్, ఆత్మకూరు మండలం పి ఆర్ టి యు అధ్యక్షులు తంగేళ్ల వాసుదేవ రెడ్డి, ఆత్మకూరు ఎస్ కార్యదర్శి నంద్యాల చౌదరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 41వ డివిజన్ కార్పొరేటర్ కు ఘన సన్మానం

**నల్లగొండ,మార్చి 01,మన సాక్షి:**



నల్లగొండ కార్పొరేషన్ 41వ డివిజన్ కార్పొరేటర్ గా ఘన విజయం సాధించిన కేసాని వేణుగోపాల్ రెడ్డికి విద్యానగర్ వసుధ టవర్స్ అపార్ట్మెంట్ వాసులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి పూల బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో వసుధ టవర్స్ అపార్ట్మెంట్ వాసులు మేరెడ్డి జనార్దన్ రెడ్డి, తుమ్మల లింగస్వామి, యరెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, లోట్లపల్లి కోటయ్య, దాయం భూపాల్ రెడ్డి, సత్తిరెడ్డి, వాసుదేవుల ప్రఖ్యాత్, రమేష్, చంద్రశేఖర్ రావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం: ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు,మార్చి 01,మన సాక్షి :**



నూతన కాలనీలలో దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ముత్తంగి డివిజన్ పోచారం పరిధిలోని మహిధర లగ్జూరియా కాలనీలో శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం నిర్మాణ పనుల కోసం ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి అతి త్వరలో నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తలారి బిక్షపతి, కోడూరి బిక్షపతి, కాలనీ అధ్యక్షులు స్వాతి, వైస్ ప్రెసిడెంట్ సురేంద్ర, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీతిరుమలనాథ స్వామి వార్షికోత్సవాలు

**గుర్రంపోడు,మార్చి 01,మన సాక్షి:**



జననాథ గుండ్ల క్షేత్రంలో రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన శ్రీశ్రీశ్రీ తిరుమల నాథ స్వామి వార్షిక మహోత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ముగింపు రోజున స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకల్లో ఆదివారం ఉదయం క్షేత్రపాలక ఆంజనేయ స్వామికి విశేష సింధూరాభిషేకం, అలంకరణ,ఆకుపూజ నిర్వహించారు. అనంతరం లోక కళ్యాణార్థం నిర్వహించిన సుదర్శన హోమం,పూర్ణాహుతి కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం స్వామివారి దివ్య దర్శనం కల్పించి, భారీ ఎత్తున ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి, నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, బుసిరెడ్డి అధినేత పాండు రంగారెడ్డి, మాజీ ఎంపీపీ చలమల మాధవి జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తిరుపతిరావు తదితరులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిగూడెం సర్పంచ్ సల్వాది సరస్వతి నగేష్, కోయి గూరోనిబావి గూడెం సర్పంచ్ ముసుకు రాజ్యలక్ష్మి పృధ్వీ, చలకుర్తి సర్పంచ్ సల్లా అంజిరెడ్డి, ప్రముఖులు మారం రామిరెడ్డి, దైదా మోహన్ రెడ్డి, చింతారెడ్డి గోవర్ధన్ రెడ్డి, దైదా నాగేశ్వర్ రెడ్డి, చింతారెడ్డి భాస్కర్ రెడ్డి, మామిడి పరుశురాములు, చింతారెడ్డి వినోద్ రెడ్డి, చింతారెడ్డి శ్రీనివాస రెడ్డి, చింతారెడ్డి వేణుగోపాల్ రెడ్డి, చింతారెడ్డి నరేందర్ రెడ్డి, దైదా మధుసూదన్ రెడ్డి, చింతారెడ్డి లోకేష్ రెడ్డి, మామిడి గిరి, దైదా శంకర్ రెడ్డి, దైదా పెద్ద నరసింహ రెడ్డి, సైదిరెడ్డి,చింతారెడ్డి వెంకటరెడ్డి, బండమీది రమేష్, దైదా రవీందర్ రెడ్డి, కుందూరు చంద్రశేఖర్ రెడ్డి, ముసుకు కృష్ణ, పులకరం యాదగిరి, పోలె చిరంజీవి, చింతారెడ్డి జయేందర్ రెడ్డి, కొప్పోలు గ్రామ దేవస్థానం చైర్మన్ ఐతగోని పరమేష్ గౌడ్, కొప్పోలు మాజీ ఉప సర్పంచ్ పులకరం కృష్ణ, కునూరి సైదిరెడ్డి, తేలుకుంట్ల రవికుమార్, కోడుమూరు వెంకటరెడ్డి, అలుగుబెల్లి ఆదిరెడ్డితో పాటు ఆరెగూడెం,కొప్పోలు, లక్ష్మీదేవి గూడెం, వెంకటాపురం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం

**తుంగతుర్తి,మార్చి 01, మన సాక్షి:**




తుంగతుర్తి మండలంలో నీ పలు గ్రామాల పిల్లల తల్లిదండ్రులు రోడ్డు భద్రత పై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ క్రాంతి కుమార్. మైనర్ డ్రైవ్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అరైవ్ అలైవ్ లో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి మాట్లాడుతూ రోడ్డు నియమ నిబంధన పట్ల ప్రజలు చైతన్యవంతులు కావాలని అన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు చిన్నపిల్లలకు వాహనాలుఇవ్వడం వలన తల్లిదండ్రులు నీ పిల్లలు 18 సంవత్సరాలు దాటకముందే వాహనాలు ఇవ్వడంతో ఎక్కడైనా ఏదైనా ప్రమాదాలు జరిగితే ఆ ప్రమాదాల కేసులో మీ కుమారుడు తల్లిదండ్రులు బాధ్యులుగాచేసి మీ కుటుంబం పై తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనాలు ఇస్తే పిల్లలకు సరదా కాస్త విషాదం అవుతుందని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో వారికి వాహనాలు ఇవ్వకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజ లుపోలీస్ బృందం పాల్గొన్నారు.

## సివి రామన్ ను ఆదర్శంగా తీసుకోవాలి

**సూర్యాపేట,మార్చి 01,మన సాక్షి:**



విద్యార్థులు ప్రముఖ శాస్త్రవేత్త సివి రామన్ ను ఆదర్శంగా తీసుకొని పరిశోధనలు చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం జయ పాఠశాలలో జయ సృష్టి 2026 సైన్స్ ఫెయిర్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా నోబెల్ బహుమతి పొందిన వ్యక్తి సర్ సివి రామన్ అని గుర్తు చేశారు. ఆయనను ప్రతి ఒక్క విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. సంస్కృతి,సాంప్రదాయాలను బొమ్మల కొలువు, డెవిల్ హౌస్, హైడ్రాలిక్ మిషన్స్, పిఎస్ఎల్ విసి--3337 నమూనాలు నానో ట్యూబ్ నమూనా సోలార్ ఎనర్జీ, యుద్ధ ట్యాంక్, ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్స్ కంట్రోల్ బైరీమెట్, ఫుడ్ కోర్ట్, స్పేస్ రూమ్ లాంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని వారిని అభినందించారు. సమాజంలోని సమస్యలను కనుగొని వాటిని పరిష్కార మార్గాలు చూపడానికి సైన్సు ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలి

## జూనియర్ సివిల్ జడ్జ్ కాటం స్వరూప



**ఆమనగల్లు,మార్చ్ 01,మన సాక్షి:**

ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని వివేక విద్యా భారతి ఉన్నత పాఠశాల ఆవరణలో వార్షికోత్సవ వేడుకలు పాఠశాల స్థాపించి 34 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జ్ కాటం స్వరూప హాజరయ్యారు.వీరితో పాటు సీనియర్ ఉమెన్స్ ఎన్సీసీ ఇన్స్ట్రక్టర్ సరోజ బాల ఠాగూర్ వైద్యులు డి పుల్లయ్య కూడా హాజరయ్యారు.మెజిస్ట్రేట్ కాటమ్ స్వరూప విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వివేక విద్యా భారతి విద్యార్థులు చదువు తోపాటు ఆటలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో అన్ని రంగాలలో ప్రతిభ కనబరుస్తున్నారని కొనియాడారు.గతంలో ఇదే పాఠశాలలో చదివి వివిధ ఉన్నత స్థాయిలలో రాణిస్తున్న విద్యార్థులను సాధారణ బడ్జెట్ పాఠశాల స్థాయిలో ఉండి కూడా కార్పొరేట్ పాఠశాలలను మించిన కార్యక్రమాలను నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.మండల స్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోలి శ్రీనివాసులు ప్రిన్సిపాల్ మహమూద్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాములబండలో రథోత్సవం.. పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి..!

**నల్లగొండ,మార్చి 01,మన సాక్షి:**



నల్గొండ మండలం రాముల బండ గ్రామంలో శ్రీసీతా రామచంద్రస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి రథోత్సవాన్ని లాగి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు మంత్రి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామస్తులంతా ఏకమైవార్షిక బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని శ్రీ సీతా రామచంద్ర స్వామిని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, స్థానిక సర్పంచ్ చామకూరి శంకర్ గౌడ్, ప్రకాష్ రెడ్డి , నరసింహ యాదవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం



**కేతేపల్లి,మార్చి 01,మన సాక్షి:**

కేతేపల్లి మండలం బండపాలెం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధి తమ ప్రాధాన్యతలో భాగమని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**చింతపల్లి,మార్చ్ 01,మన సాక్షి:**



చింతపల్లి మండల పరిధిలోని వెంకటం పేట ( తేదేడు ) గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి గుట్టపై ఆదివారం నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు హాజరు కావాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదివారం క్యాంపు కార్యాలయానికి వెళ్లి వారిని కలిసి ఆహ్వాన పత్రికను ఆలయ పూజారి, సురభి సత్యనారాయణ శర్మ , మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి గ్రామ పెద్దలు అందజేశారు.వారిని కలిసిన వారిలో సురభి కృష్ణమూర్తి శర్మ, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్ శర్మ, తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## తుపాకీ స్వాధీనం..వ్యక్తిపై కేసు నమోదు..!

**కుల్కచర్ల, మార్చ్ 01,మన సాక్షి:**



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన మాదాసు అనంతరాములు తండ్రి చెన్నయ్య వయస్సు 37 సంవత్సరాలు కులం ఎస్ టి ( చెంచు ) వారి వద్ద అనాధికారంగా దేశి తుపాకీ ( కంట్రీ మేడ్ విపన్) ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం పై కుల్కచర్ల పోలీస్ సిబ్బంది చట్టపరమైన విధానాన్ని అనుసరించి అతని నివాసంలో శోధన నిర్వహించగా అనుమతి లేకుండా కలిగి ఉన్న దేశి తుపాకీ స్వాధీనం చేసుకున్నారు.ఆయుధం కొంతకాలంగా అడవి పందుల వేటకు ఉపయోగించినట్లు విచారణలో వెల్లడయింది. ఈ విషయమై సంబంధించిన చట్టాల ప్రకారంగా కేసు నమోదు చేసి, నిందితుడిని న్యాయస్థానానికి హాజరపరచగా న్యాయస్థానం అయినను రిమాండ్ కు తరలించడం జరిగిందని కుల్కచర్ల స్థానిక ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు. అలాగే జిల్లా మెజిస్ట్రేట్ అనుమతి లేకుండా ఎవరు ఎలాంటి తుపాకులను లేదా ఆయుధాలను కలిగి ఉండకూడదని హెచ్చరించారు. అనుమతి లేకుండా ఆయుధాలు కలిగి ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. దేశి తుపాకులు వంటి అణాధికార ఆయుధాల వలన మానవులకే కాకుండా జంతువులు కూడా ప్రాణహాన్ని కలిగించే ప్రమాదకరమైనవి. సరియైన శిక్షణ అనుమతి మరియు చట్టపరమైన అవగాహన లేకుండా ఆయుధాలు వినియోగించారని పేర్కొన్నారు.

## విజ్ఞాన విహార యాత్రలో పత్తిపాక విద్యార్థులు

**ధర్మారం, ఫిబ్రవరి 01,మన సాక్షి:**




పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆదివారం రోజున కరీంనగర్ లోని పలు సందర్శనీయ స్థలాలకు విజ్ఞాన విహార యాత్రకు తరలి వెళ్లారు. ముందుగా ఎలగందుల ఖిల్లా కోటను సందర్శించి దాని ఆవశ్యకతను తెలుసుకున్నారు.ఈ కోట 12వ--13వ శతాబ్దాల్లో నిర్మాణం ప్రారంభం అయి కాకతీయుల కాలంలో ప్రాధాన్యత పొంది,తరువాత వివిధ ముస్లిం రాజవంశాల పరిపాలనలో వెలుగొంది .నిజాం కాలంలో చివరి ప్రధాన పరిపాలన కేంద్రంగా ఉందనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న విద్యార్థులకు వివరించారు. అలాగే ఈ కోట సుమారు 200 అడుగుల ఎత్తైన కొండపై నిర్మాణం చేశారని, బలమైనరాతి గోడలుబురుజులు,రహస్య మార్గాలుదేవాలయ, మసీదు అవశేషాలు కోటలో విద్యార్థులకు చూపిస్తూ పర్యటన ముందుకు సాగింది.ఒకప్పుడు జిల్లా ప్రధాన కేంద్రంగా ఉన్న ఎలగందుల కోట ప్రస్తుతం ముఖ్య పర్యాటక స్థలంగా ఉందని మల్లన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, అనుమల్ల శారద, సిరిపురం సునిల్, చెక్కపల్లి అరుణశ్రీ,కత్తి రజిత,క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్,లక్ష్మి మాల,ఆశా కార్యకర్తలు ఎదుల్ల జలజ, ఎదుల్ల సరిత, తల్లిదండ్రులు ఎదుల్ల అనిల్, రమ్య, మోదుంపెల్లి అంజలి,కాంపెల్లి రజిత, ఎదుల్ల సుజాత, ఎదుల్ల అంజలి, మక్తుమ్ భీ, హసీనా, జమ్మికుంట శ్రావణ్, తమ్మడవేణి సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి



**హాలియా,ఫిబ్రవరి 28,మన సాక్షి:**

అనుముల మండలం శ్రీనాథపురం గ్రామ పరిధిలో వేదాంత్ పాఠశాల వార్షిక దినోత్సవ కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు ముఖ్య అతిథి హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ హాజరై విద్యార్థులకు జ్ఞాపిక శిల్డ్స్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ భూప్రపంచం లో చదువుని మించిన ఆయుధం వేరేది లేదు అని అందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఎంతో కష్టపడు పని చేసి మీ భవిష్యత్తు కోసం తపన పడుతున్న తల్లితండ్రులకు మీరు మంచిగా చదువుకొని మీ తల్లి తండ్రులకి మి గ్రామానికి కి మంచి పేరు తీసుకరావాలని అన్నారు. ఉన్నత విలువలతో కూడిన మెరుగైన విద్యను అందిస్తున్న వేదంతా పాఠశాల యాజమాన్యాన్ని అభిందించారు.

## వికారాబాద్ జిల్లా కౌన్సిలర్ లకు సన్మానం

**కొడంగల్, మార్చి 01,మన సాక్షి:**



కొడంగల్ నియోజకవర్గం కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందరం ప్రశాంత్ వికారాబాద్ జిల్లా, ఆర్యవైశ్య సంఘం నాయకులలకు వికారాబాద్ జిల్లా కౌన్సిలర్ చిగుళ్లపలి రమేష్ కుమార్, సత్యనాథం, రాఘవేందర్, బాదం అనురాధ, పరిగి మున్సిపల్ కౌన్సిలర్ బద్దం శ్రీనివాస్ అఖిలా కు ఘనంగా శాలువాతో, పూలమాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కటకం శివకుమార్ గుప్తా, మహాసభ ఉపాధ్యక్షులు తాళ్లపల్లి బాలేశం గుప్తా, తాండూర్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కొత్రకే విజయలక్ష్మి, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు యాష్కీ శిరీష, జిల్లా కార్యదర్శి మల్లే లక్ష్మణ్ గుప్తా, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు సోమా రమేష్ గుప్త, కోటికే శ్రీనివాస్, వివిధ మున్సిపల్ కౌన్సిలర్లు, సంఘ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**కోటగిరి, మార్చి 01,మన సాక్షి:**



పోతంగల్ మండలంలోని, తిరుమలపూర్ గ్రామంలో స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ అఖిల్, డాక్టర్ ఇర్ఫాన్ రోగులకు పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఉచిత సేవలందించిన వైద్యులకు ధన్యవాదాలు తెలుపుతూ సర్పంచ్ బోయి సైదవ్వ ,ఉప సర్పంచ్ బెలిగే సంజు కుమార్, వార్డ్ మెంబర్ కాశయ్య ,లక్ష్మి, కూనపల్లి నాగేశ్వర్ పటేల్, శివరాజ్ పటేల్, హాస్పిటల్ వారు వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వడ్ల సురేష్, పంచాయతీ కార్యదర్శి , జీపీ సిబ్బంది ,గ్రామస్తులు తదితరులు, పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ దళిత అమరవీరులకు ఘన నివాళి



**కుల్కచర్ల, మార్చి 01,మన సాక్షి :**

కుల్కచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రిజర్వేషన్ పోరాటంలో అమరులైన నాయకులకు నివాళ్ళ అర్పించిన మండల ఎమ్మార్పీఎస్ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించడం జరిగింది . మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ మాట్లాడుతూ.... పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితం వలన ఏర్పడిన ఎస్సీ రిజర్వేషన్ లో భాగంగా ఎంతోమంది అమరులు అయిన సందర్భంగా వారి త్యాగాలను స్మరిస్తూ మార్చి 01 న ఎమ్మార్పీఎస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగని వెంకట్ రాములు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు, దుల్ల కాడి మొగులయ్య ఉపాధ్యక్షులు, బైండ్ల బాలకృష్ణ రావు దళిత సంఘాల మాజీ ప్రధాన కార్యదర్శి, సాలేటి రవికుమార్ పంచాయితీ కార్యదర్శి, జిల్లెల చంద్రయ్య దళిత సంఘం ఉపాధ్యక్షులు, జెటిగళ్ల వెంకటయ్య మాజీ గ్రామ అధ్యక్షులు, నాగని బిచ్చయ్య ఎమ్మార్పీఎస్ సలహాదారులు, శివాని ఎల్లయ్య వార్డు సభ్యులు, దండు వెంకటయ్య గ్రామ పంచాయతీ కరోబర్ , ప్రభాకర్ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు, దోరేటి రాములు గ్రామ అధ్యక్షులు, ఆనంద్ వీరంపల్లి, దొమ్మ బాబయ్య , భువని వెంకటయ్య, కర్రె వెంకటయ్య, తుప్పలి మల్లయ్య, చెన్నయ్య, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు...

## ఆదర్శ బాలికల వసతిగృహం ఆకస్మిక తనిఖీ



**వెల్దండ,మార్చి 01,మన సాక్షి:**

వెల్దండ మండల కేంద్రంలోని ఆదర్శ బాలికల వసతి గృహాన్ని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లోని ఆహారాన్ని పరిశీలించి అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యార్థులకు మిస్ చార్జీలు పెంచి, సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నారని తెలిపారు. పరీక్షలో వందశాతం ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదిగొండ రమేష్, సిబ్బంది మంజుల, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి..!

**వెల్దండ,మార్చి 01,మన సాక్షి :**



మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని నాయకులు పోలే అశోక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గెల్వయ్య అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివారం మాదిగల అమరవీరుల చిత్రపటాలకు ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలే అశోక్ మాట్లాడుతూ.. మాదిగ అమరవీరుల త్యాగం, మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటం ద్వారా మాదిగ రిజర్వేషన్ వర్గీకరణ సాధించుకున్నామని తెలిపారు. గత 75 సంవత్సరాలుగా రాని విద్యా ఉద్యోగ అవకాశాలు నేడు వర్గీకరణ తర్వాత పొందుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దూళ్ళ చిన్న పెద్దయ్య, ఈదులపల్లి శ్రీనివాస్, వెంకటేష్, లక్ష్మణ్ ప్రకాష్, పకాడీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి బ్రాహ్మణ ధర్మం

శివంపేట,మార్చి 01,మన సాక్షి:



దేశానికి బ్రాహ్మణ వేదం ధర్మం సత్యాన్ని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి శిరోమణి శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి అని సిరి పుష్పగిరి పీఠాధిపతుల ఆనంద విద్యాశంకర భారతి మహాస్వామి అన్నారు.మండల కేంద్రమైన శివంపేటలో శిరోమణి శాస్త్రి విశ్వనాథ శాస్త్రి శత జాయంతి ఉత్సవాలకు అతిథిగా విచ్చేసి మండల కేంద్రమైన సివంపేటలోని బగళాముఖీ శక్తి పీఠం దేవాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై వేద పండితులను ప్రజలను భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు సనాతన ధర్మం. బ్రాహ్మణ వేదం. సత్యాలకు గురించి నాడు చెప్పిన వ్యక్తి నేడు మన మధ్యలో లేకపోవడం ఆయనను స్మరించుకుంటూ ఆయన శిష్యులు వేద పండితులు ఏర్పాటు చేయడం మహా గొప్ప విషయమని శ్రీ పుష్పగిరి పీఠాధిపతుల అనునండా. విద్యా శంకరా భారతీయ మహాస్వామి పేర్కొన్నారు.ముందుగా ఆయన కుమారుడైన శ్రీ భగలాముఖి శక్తి పీఠం దేవాలయం ప్రధాన ఆచార్యుల ఎస్ వెంకటేశ్వర శర్మ దంపతులను ఘనంగా సన్మానించారు. వేద పండితులను కూడా శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు స్వామి వారి ఆశీస్సులు పొందారు వేద పండితులు శాస్త్రుల పురుషోత్తమ శర్మ. సాసురుల ప్రేమ దేవత దత్త శర్మ. శాస్రుల మాధవి వామన శర్మ. శాస్రుల లక్ష్మి వెంకటేశ్వర శర్మ. శాస్త్రుల కుమార శర్మ... ఈ కార్యక్రమంలో సర్పంచ్లు ఎస్ నారాయణరావు ఆర్ వెంకటేశం. మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్త మాజీ సర్పంచ్ పి రమేష్ గుప్తా. ప్రముఖులు నాయకులు కాంతారావు. ఎంవి కిషన్ రావు. ఎల్ నర్సింగరావు. రిటైర్డ్ ఉపాధ్యాయులు రఘురామ శర్మ. నాయకులు బి రామా గౌడ్. లక్ష్మీ నరసయ్య ముద్దగల రాజు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వేదా పండితులు భక్తులు ప్రజలు గ్రామస్తులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# రాజకీయ లబ్ధి కోసం ఎంపీపై విమర్శలు సరికాదు

వెల్దండ,మార్చి 01,మన సాక్షి:



నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర ఘటనలో పసిపాప మృతికి కారణాలు తెలుసుకోవడానికి ఎంపీ డాక్టర్ మల్లు రవి ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కమిటీ వేయడం జరిగింది. దీంతో వెల్దండ మండల బీఆర్ఎస్ నాయకులు నిజాలు తెలుసుకోకుండా శనివారం ఎంపీపై మతిభ్రమించిందనే వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన పుల్లయ్య ఆదివారం మండలంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వాస్తవాలను తెలుసుకోకుండా పసిపాప మరణాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయ మైలేజ్ కోసం వాడుకోవడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రంలోని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఓడిపోయి, ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘోరపరాభావం ఎదుర్కొని ఓటమిని తట్టుకోలేక, కల్వకుర్తిలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎవరో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, గోలి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల వెంకటేష్, జూపల్లి భాస్కరరావు వీరందరిలో నియోజకవర్గ ఇన్చార్జి ఎవరో తెలుసుకోలేక తికమకకు గురై మతిభ్రమించి మాట్లాడుతున్నారని పుల్లయ్య తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డిల పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ కౌన్సిలర్లకు ఘన సన్మానం



నారాయణపేట టౌన్,మార్చి 01,మన సాక్షి:

నారాయణపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ భవన్ లో మున్సిపాలిటీ కి నూతనంగా ఎన్నికైన ఎస్సీ ఎస్టీ కౌన్సిలర్లను అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.9 వవార్డు కౌన్సిలర్ యు మహేష్ ,5వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర,,10 వ వార్డు కౌన్సిలర్ జయశ్రీ లను అంబేద్కర్ జిల్లా జాతర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భం గా జిల్లా జాతర కమిటీ సభ్యులు ఈశ్వరమ్మ, టి మాధవ్,చంటి చిన్ని కృష్ణ లు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ఆ యా వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ ఆశయాల కోసం కృషి చేయాలని జాతర కమిటీ తరఫున సూచించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ మమ్మల్ని సన్మానించిన జిల్లా జాతర కమిటీ కి ప్రత్యేకంగా ధన్యవా దాలు తెలిపారు.మావంతు ఏ అవసరమొచ్చిన సంఘా నికి అందుబాటులో ఉంటామ ని వారు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఆజమ్మ, నాగమ్మ, హన్మంతు,గోపి పాండు, టి.హన్మంత్,అరుణ్, వెంకటేష్, నరసింహ, శివ, బాబు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వెల్దండ,మార్చి 01,మన సాక్షి:



వెల్దండ మండల కేంద్రంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల 2007-08 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆకృతి గార్డెన్లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 19 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకోవడంతో అలనాటి మధురానుభూతులను గుర్తు చేసుకున్నారు. చిన్ననాటి స్నేహితులను, పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను కలుసుకోవడానికి దూర ప్రాంతాల నుంచి తరలివచ్చారు. అనంతరం విద్యా నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ఆ కాలం మాకు కేవలం విద్య నేర్పిన రోజులు మాత్రమే కాదు, గురువుల పట్ల గౌరవం, సమాజం పట్ల గౌరవం, విలువల పాటలు అందించిన బంగారు కాలమని భావోద్వేగంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు రాములు సార్, శ్రీదేవి, అనురాధ, తారక రామారావు, మరియు విద్యార్థులు సిర్సగండ్ల శేఖర్, విష్ణు, ఖాదర్, చిరంజీవి, గంగాపురం శేఖర్, రోహిత్, తిరుపతమ్మ, హాసియా, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు

నారాయణపేట టౌన్, మార్చి 01, మన సాక్షి:



నారాయణపేట పట్టణం అశోక్ నగర్ కాలనీలో గజ్జమ్మ దేవాలయం వెళ్లే దారిలో ఉన్న మురికి కాలువను ఇటీవల ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ చెందిన వార్డు అధ్యక్షుడు సిద్ధం లక్ష్మణ్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వార్డుల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా మొట్టమొదటగా తమ అభ్యర్థి కౌన్సిలర్ గా విజయం సాధించినందుకు ప్రజల వార్డు సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ సందర్భంగా ఒక్కొక్క సమస్యను ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నెరవేరుస్తానని వార్డు అధ్యక్షుడు సిద్ధం లక్ష్మణ్ చెప్పారు. జెసిబి తో ఎన్నో ఏళ్లగా పేరుకుపోయిన మురికి కాలువ చెత్త చెందారా న్ని తీయించి వార్డు ప్రజలకు దోమల బెడద నుండి నివారణ కల్పించాలని వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గొల్ల లక్ష్మణ్ అరవింద చారి, ఆనంద్ , వల్లి తదితరులు పాల్గొన్నారు.

# వేద పాఠశాలలకు తన వంతు సహకారం

శివంపేట,మార్చ్ 01,మన సాక్షి:



బ్రాహ్మణులు నిర్మించే వేద పాఠశాలలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని మీద కెపి రఘునందన్ రావు అన్నారు మండల కేంద్రమైన శివంపేటలో లోని శ్రీ భగలాముఖి శక్తిపీఠం దేవాలయం లో నిర్వహించిన శివంపేటకు చెందిన శిరోమణి శాసరుల విశ్వనాథ శాస్త్రి గారు శతజాయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా వచ్చి అనంతరం ఆయన ప్రసంగిస్తూ వారి శతజాయంతి ఉత్సవాలకు నేను రావడం ఎంతో గర్వంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా పేద పాఠశాల నిర్మిస్తే నిర్మాణానికి తన వంతు సహకరిం ఎప్పుడు ఉంటుందని ఎంపీ రఘునందన్ రావు చెప్పారు. రిటైర్డ్ ఐ ఏ ఎస్. అధికారి నర్సింగరావు. మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్. సర్పంచ్ ఆర్ వెంకటేశం మాజీ సర్పంచ్ పేరు రమేష్ గుప్తా. బిజెపి నాయకులు నర్సారెడ్డి వంజరి శ్యామ్.. ముందుగా సిరమణి శాస్త్రి విశ్వనాథ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలో వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా వారిని శాలువలతో ఘనంగా సన్మానించిన శ్రీ బగలాముఖి శక్తిపీఠం దేవాలయం ప్రధాన ఉపాసకులు. ఎస్ వెంకటేశ్వర్ల శర్మ. ఎస్ వామన శర్మ. పేద పండితులు తదితరులు ఘనంగా సన్మానించారు శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి. లారీ శత జాతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల నుంచి వేద పండితులు భక్తులు ప్రజలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

## ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట టౌన్,మార్చి 01, మన సాక్షి:



శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రక టనలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ మార్చ్ 31 వరకు అమల్లో ఉన్నందు న జిల్లాలో పోలీసు అధికా రుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావే శాలు, ఊరేగింపులు, ధర్నా లు వంటి కార్యక్రమాలు, బహి రంగ సభలు, ప్రజలు గుమ్మి గుడి ఉండే విధంగా కార్య క్రమాలు నిర్వహించ డానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా జీవ నానికి ఇబ్బంది కలిగించేందు కు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలి పారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమో దు చేయబడతాయని తెలి పారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని సూచించారు.

# దేవాలయ అధ్యక్షునిగా పడాల శ్రీనివాస్



తుర్కపల్లి ,మార్చి 01,మన సాక్షి-

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా పడాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా కట్కూరి వెంకటేష్, కోట జహంగీర్, ప్రధాన కార్యదర్శిగా కొక్కొండ లక్ష్మీ నారాయణ గౌడ్, కోశాధికారిగా బోరెడ్డి పురుషోత్తం రెడ్డి, సహాయ కార్యదర్శిగా పాముల జంగయ్య, 20 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు...

# మియాపూర్ నాయనమ్మ కుంట చెరువు ప్రారంభం



శేరిలింగంపల్లి, మార్చి 01, మన సాక్షి:

మియపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీలో గల నాయనమ్మ కుంట చెరువు సుందరీకరణ పునరుద్ధరణ పనులు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్, హెచ్డిఎఫ్.సి బ్యాంక్ ప్రతినిధులతో కలిసి చెరువును ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ హెచ్డీఫ్సీ బ్యాంక్ క్సర్ నిధులతో మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ చెరువు పునరుద్ధరణ పనులు పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. చెరువులను సంరక్షించడం ద్వారా భూగర్భ జలాలు పెరగడమే కాకుండా జీవ వైవిధ్యం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని చెరువులను దశలవారీగా అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం తన లక్ష్యమని తెలిపారు. చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రజలు కూడా చెరువులను కాపాడడంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్డీఫ్సీ బ్యాంక్ ప్రతినిధులు, ఐటీ సంస్థల ప్రతినిధులు, నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యల పై బీజేపీ నాయకుల పర్యటన



శేరిలింగంపల్లి, మార్చి 01,మన సాక్షి:

హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ, గంగారాం ప్రాంతాల్లో బీజేపీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి స్థానికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం పరిస్థితులను పరిశీలించారు. అదేవిధంగా గంగారాం బస్తీ దవాఖానలో ఉన్న వసతులను పరిశీలిస్తూ, అక్కడి పరిస్థితులపై అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకుని, త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్, బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ అజిత్ సేనాపతి, బీజేపీ సీనియర్ నాయకులు దేవాల్ యాదవ్, మోహన్ ముదిరాజ్, బీజేపీ డివిజన్ కార్యదర్శి రాజు యాదవ్, హఫీజ్‌పేట్ డివిజన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు, బీజేపీ నాయకులు పవన్ కుమార్, రామకృష్ణ, మునిస్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ ట్రైసైకిల్ వీల్ చైర్ అందజేత




శేరిలింగంపల్లి,మార్చి 01,మన సాక్షి:

శేరిలింగంపల్లి డివిజన్ తారానగర్‌లోని శ్రీశ్రీశ్రీ తుల్జాభవాని ఆలయం ఆవరణలో నిరాశ్రయుడైన ఒంటరి దివ్యాంగుడికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తన సొంత ఖర్చులతో ఎలక్ట్రిక్ ట్రైసైకిల్ వీల్ చైర్‌ను అందజేశారు.సందర్భంగా కార్పొరేటర్ ముందుగా తుల్జాభవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు కార్పొరేటర్‌ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ, ఒంటరి వృద్ధాప్యంలో ఉన్న దివ్యాంగులకు శారీరక సహాయం కంటే ప్రేమ, ఆత్మీయత, గౌరవం ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, తుల్జాభవాని ఆలయ ఛైర్మన్ బీ. రాజశేఖర్ రెడ్డి, పవన్, నటరాజ్, రేణుక, శిరీష, సత్యనారాయణ, సత్యం, కిరణ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, అంబేద్కర్ భవన్ జనచైతన్య అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్, సుధాకర్ రెడ్డి, ముసలయ్య, ప్రవీణ్, సందీప్, పప్పు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..!





## మద్యం సేవించి పట్టుబడ్డ 14 మంది పై కేసులు నమోదు

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

## మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ, మార్చి 01, మన సాక్షి:**

నల్లగొండ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో విస్తృత డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి మాడుగులపల్లి టోల్ ప్లాజా వద్ద మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి 48 గంటల పాటు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. మిర్యాలగూడ రూరల్ సీఐతో పాటు నలుగురు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది సమన్వయంతో భారీ వాహనాలు అయిన లారీలు, కంటైనర్లు, ట్రక్కులను లక్ష్యంగా చేసుకుని డ్రైవర్లకు బ్రెతలైజర్ పరీక్షలు నిర్వహించారు.

మొత్తం 3,153 మంది డ్రైవర్లను తనిఖీ చేయగా, వారిలో 14 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి, వారి వాహనాలను సీజ్ చేశారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం కోసం జిల్లాలో నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. భారీ వాహనాల డ్రైవర్లు దీర్ఘకాల ప్రయాణాలు చేసే సమయంలో మద్యం సేవించడం ప్రమాదాలకు దారితీస్తుందని, ఇది చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో రోడ్డు భద్రత పట్ల పోలీసులు కట్టుబడి ఉన్నారని, వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐ పి.ఎన్.డి ప్రసాద్, ఎస్సైలు కృష్ణయ్య,వెంకటేశ్వర్లు, శేఖర్, సైదులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీముక్కంటేశ్వర స్వామి తిరునాళ్ల మహోత్సవానికి ఆహ్వానం

**రామసముద్రం,మార్చి 01,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని ఊలపాడు గ్రామ పంచాయతీ నరసాపురం గ్రామం లో కొలువైన శ్రీ ముక్కంటేశ్వర స్వామి వారి తిరుణాళ్లకు ఈ నెల మూడవ తేదీమంగళవారం, బుధవారం, గురువారం నుంచి పాల్గుణ మాసం బహుళచవితి మార్చి 5 వతేదీ వరకు వసంతోత్సవం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని నరసాపురం గ్రామ పెద్దలు, గ్రామ స్థులు తెలియజేశారు. నరసాపురం గ్రామం మొత్తం విద్యుత్ దీపాలంకరణ, పచ్చని తోరణాలతో తో ముస్తాబు చేశారు. మండలంలోనే ప్రసిద్ధి గాంచిన నరసాపురం శ్రీముక్కంటేశ్వర తిరుణాళు గ్రామస్థులు మాట్లాడుతూ మూడు రోజులు పాటి జరిగే శ్రీ ముక్కంటేశ్వర స్వామి మార్చి 3న స్వామివారికి జరిగే కళ్యానోత్సవం ప్రధాన ఆకర్షణలని అనంతరం స్వామివారికి రథోత్సవం వసంతోత్సవం, గ్రామోత్సవం నిర్వహించి స్వామి వారి తిరునాళ్ళు ముగింపు అవుతుందని కావున ప్రతి ఒక్కరూ విచ్చేసి స్వామిని దర్శించి తరించవలసిందిగా కోరుకుంటున్న ఆలయం వద్ద ప్రతి రోజు రాత్రి అన్న దానం నిర్వహించడం జరుగుతుందని గ్రామ స్థులు తెలిపారు.

# మదనపల్లిలో ముగిసిన శిక్షణ తరగతులు

**మదనపల్లి రూరల్, మార్చి 01, మన సాక్షి:**



మదనపల్లి పట్టణం ఎన్జీవో హోమ్ వేదికగా రెండు రోజుల పాటు నిర్వహించిన ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు ఆదివారం అత్యంత విజయవంతంగా ముగిశాయి. చిత్తూరు, తిరుపతి, మరియు అన్నమయ్య జిల్లాల నుండి అసోసియేషన్ నాయకులు, కార్యకర్తలు ఈ శిక్షణలో పాల్గొని వక్తల ప్రసంగాలను ఆలకించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సంస్థ ప్రస్తుత స్థితిగతులు మరియు ఉద్యోగుల సంక్షేమంపై సుదీర్ఘంగా చర్చించారు. కార్మికుల హక్కుల రక్షణలో అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని, సంస్థ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీ రమణారెడ్డి మాట్లాడుతూ.. నాయకులు నిత్యం ఉద్యోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు. లీడర్‌షిప్ క్వాలిటీస్ (నాయకత్వ లక్షణాలు) మరియు క్షేత్రస్థాయిలో చేయవలసిన సంక్షేమ సేవల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ శివారెడ్డి మాట్లాడుతూ.. పని ఒత్తిడిలో ఉన్న ఉద్యోగులు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించి, ఉద్యోగులు అడిగిన పలు సందేహాలకు సమాధానాలిచ్చారు. పర్సనల్ డిపార్ట్‌మెంట్ అంశాలపై రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి మోహన్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధ్యక్షులు వినోద్ బాబు, రాష్ట్ర నాయకులు బాబు, చెంచులయ్య, మహేశ్వరి, రత్నం మరియు ఉమ్మడి జిల్లాల రీజినల్ కార్యదర్శులు, వివిధ డిపోల నాయకులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు సాగిన ఈ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు..

# చంద్రశేఖర స్వామి ఆలయంలో ఘనంగా ధ్వజా రోహణం

**రామసముద్రం,మార్చి 01,మన సాక్షి:**



రామసముద్రం మండల కేంద్రంలోని దిగువ పేటలో కొలువైన శ్రీ ప్రసన్న పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి బ్రహోత్సవాలు భాగంగా ఆదివారం ఆలయఅర్చకులు బాలాస్వామి అర్చకులు బృందం వారిచే వేద మంత్రాలతో ద్వాజారోహనం ప్రారంభించారు. ఉదయం స్వామి వారికి అభిషేకాలు, అర్చన లు ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని భక్తులకు దర్శనం కల్పించి తీర్థ ప్రసాధాలు అందజేశారు.

# మహిళలకు పనిచేసే చోట భద్రత కల్పించాలి



**మిర్యాలగూడ, మార్చి 01, మన సాక్షి:**

మహిళలకు పనిచేసే చోట భద్రత కల్పించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధని కోరారు. ఆదివారం పట్టణంలోని సీతారాంపురంలో సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**మిర్యాలగూడ, మార్చి 01, మన సాక్షి:**

మండలంలోని మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ నియోజక ఇంచార్జ్ మచ్చ ఏడుకొండలు మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ పీ ఎస్ జాతీయ నాయకులు దైద సత్యం మాదిగ,ఎంఆర్పిఎస్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్ర నాగరాజు,మాదిగ బిజెపి రాష్ట్ర మిర్యాలగూడ అంబేద్కర్ పట్టణ సంఘం అధ్యక్షులు దైద శ్రీనివాస్ మాదిగ,నాయకులు భరణి శ్యామ్ కుమార్ మాదిగ మహంకాళి సురేష్ మాదిగ ఎంఏఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం సాల్మన్ మాదిగ, ఎమ్మార్పీ నల్గొండ జిల్లా అధికార ప్రతి శ్రీనివాస్ మాదిగ, బొంగరాల బొంగరాల వెంకటేశ్వర్లు ,మురళి కత్తుల సూరన్న,రిటైర్డ్ ఉద్యోగి దైద కిరణ్ దైద శ్రీకాంత్,మాజీ కౌన్సిలర్ వెంకటేష్ ఉబ్బపల్లి శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన క్రీడలు..!

**వేములపల్లి, మార్చి 01, మన సాక్షి:**



మండలంలోని ఆమనగల్లు గ్రామంలో కాకతీయల కాలం నుండి ప్రసిద్ధి శ్రీ రామలింగేశ్వర జాతర రాష్ట్రస్థాయి కబడ్డీ,కోలాటం క్రీడలను ఆదివారం దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్ తో కలిసి మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు ప్రారంభించారు. అనంతరం జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలను ప్రారంభించారు. అంతకుముందు శ్రీరామలింగేశ్వర దేవాలయంలో అర్చకులు రెంటాల సతీష్ శర్మ,మణిశర్మ ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు దేవాలయ చైర్మన్ తో కలిసి డిఎస్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కబడ్డీ క్రీడలలో పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా డిఎస్పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు ఫ్రెండ్లీ క్రీడలు నిర్వహించుకోవాలని కోరారు. జాతర భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు బాగున్నాయన్నారు. కోరుకుంటే వరాలిచ్చే దేవాలయంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పిల్లల సందీప్, ఎలికంటి భరత్,ఎస్సై వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్లు సాలెం రాజు,గంట స్వాతి నరసయ్య, పంచాయతీ కార్యదర్శి షేక్ జానీ, రాష్ట్ర ఐ ఎన్ టి యు సి కార్యదర్శి బంటు చుక్కయ్య గౌడ్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి, కాంగ్రెస్ మండల నాయకులు రావు ఎల్లారెడ్డి, రవీందర్ రెడ్డి,ధర్మకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# హోలీ ఉత్సవం..ఇష్టపడని వారి పై రంగులు చల్లోద్దు: జిల్లా ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట,మార్చి 02,మన సాక్షి:**



హోలీ పండుగ సందర్భంగా ఉత్సవం జరుపుకునే వారు ప్రమాదాలకు దూరంగా ఉంటూ సంతోషకర వాతావరణంలో కలిసిమెలిసి జరుపుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. రహదారుల పై క్రమశిక్షణతో ఉండాలి అని కోరారు. రంగులు చల్లుకునే సమయంలో పరిసరాలను గమనించాలని కోరారు. రంగులు ఇష్టపడని వ్యక్తులపై బలవంతంగా రంగులు చల్లవద్దు అని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దు, మద్యం మత్తులో వాహనాలు నడకకూడదని,ఉత్సవం విషాదం కాకూడదు అని అన్నారు. రసాయన రంగులు ఉపయోగిస్తే అనారోగ్యం కలిగే అవకాశం ఉన్నది, కావున సంప్రదాయ రంగులతో హోలీ జరుపుకోవాలని కోరారు. నివాసాలపై, ప్రార్థనా మందిరాలపై రంగులు చల్లకూడదుని, పండుగ అనంతరం ఎవరుకుడా లోతైన నీటిలోకి, నీటి ప్రవాహం ఉన్న కాల్వలోకి ఈతలకు వెళ్ళకూడదని,తొందరపాటు, అత్యుత్సాంతో ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, ఇతరులను మహిళలను గౌరవించాలి అన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వీధుల్లో,బహిరంగ ప్రదేశాలలో గుంపుగా ద్విచక్ర వాహనాలు,ఇతర వాహనాల నిషేధం గలదని . ఇవి శాంతిభద్రతలకు విఘాతం లేదా ప్రజలకు అసౌకర్యం కలిగిస్తాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నదని గుంపులుగా చేరడం, సభలు,సమావేశాలు, ఊరేగింపుల పై నిషేధాజ్ఞలు ఉన్నాయి అని ఎస్పి గుర్తు చేశారు. పోలీసు సూచనలు, నియమాల ఉల్లంఘనకు పాల్పడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# నీరు రాక ఎండిపోతున్న వరి పొలాలు..!

**పెన్ పహాడ్,మార్చి 01,మన సాక్షి:**



మండల పరిధిలోని నూర్జంపేట, మీగ్య తండా, చిన్న సీతారాం తండా, జల్ మాల్ కుంట తండా, మల్కాపురం మరియు వివిధ గ్రామాలలో శ్రీరాంసాగర్ కాలువల ద్వారా కాలేశ్వరం జలాలు వస్తాయని ఆశతో రైతులు వరి పొలాలు నాట్లు వేసినారు. ప్రస్తుతం కొన్ని పొలాలు పొట్ట దశలో ఎండిపోతున్నాయి, ఆదివారం నూర్జంపేట కు చెందిన మహిళ రైతు వాంకుడోత్ గీత మన సాక్షి దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ గతంలో మాదిరిగా శ్రీరాంసాగర్ కాలువల ద్వారా కాళేశ్వరం జలాలు వస్తాయని ఆశతో వరి పొలాలు నాటు పెట్టామని కాళేశ్వరం జలాలు రాకపోవడంతో వరి పొలాలు పూర్తిస్థాయిలో ఎండిపోతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు శ్రీరాంసాగర్ కాలువల ద్వారా కాళేశ్వరం జలాలు తీసుకువచ్చి గిరిజన రైతుల వరిపొలాలను కాపాడాలని ఆమె అన్నారు. శ్రీరామ్ సాగర్ కాల్వ ద్వారా కొన్ని ప్రాంతాలకు నీరు వస్తుందని పెన్ పహాడ్ మండలంలో శివారులో ఉన్న తండాలకు నీరు రాకపోవడంతో వరి పొలాలు పూర్తిస్థాయిలో ఎండిపోతున్నాయని ఇప్పటికైనా కాలువల ద్వారా నీరు వస్తే పొలాలు పండుతాయని పలువురు రైతులు తెలిపినారు. వారాబంది ప్రకారము వచ్చిన బోర్లలో బావులలో భూగర్భ జలాలు పైకి వచ్చి నీరు దొరుకుతుందని కొంతమేరకైనా వరి పొలాలు పండుతాయి అని పలువురు రైతులు తెలిపినారు.

# చింతపల్లిలో వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు

**చింతపల్లి,మార్చి 01,మన సాక్షి:**



చింతపల్లి మండలంలోని ఇటీవల జరిగిన స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో వివిధ గ్రామాలలో గెలుపొందిన వార్డు సభ్యులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మార్చి 2 నుండి మార్చి 7 వరకు జనరల్ ఓరియంటేషన్ శిక్షణ తరగతులు 5 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుజాత శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మొత్తం 36 గ్రామపంచాయతీలను మూడు బ్యాచ్ లు గా ఈ శిక్షణ తరగతుల కోసం విభజించడం జరిగిందన్నారు. అందులో మొదటి బ్యాచ్ కు అనాజిపురం,తంబాలాజీ తండా, బోర్డు మీద తండా, బోత్యా తండ, చాకలి షేర్ పల్లి, చింతపల్లి, దేన్య తండ, ధైర్యపురి తండ, గడియ గౌరారం, గొడకొండ్ల, గొల్లపల్లి, గ్రామాలకు సంబంధించిన వార్డు సభ్యులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరుకావాలని ఎంపీడీవో పేర్కొన్నారు. తదుపరి రెండు బ్యాచ్లకు మొదటి బ్యాచ్ కు శిక్షణ పూర్తి అయిన అనంతరం తిరిగి మిగతాగ్రామాల బ్యాచ్ లకు ఇవ్వడం జరుగుతుందని వివరించారు.

# పది పరీక్షలకు..పదింతల కసరత్తు..!

## పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

## శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ముందుకు

## మార్చి 14 నుంచి పరీక్షలు ప్రారంభం



**కంగ్టి, మార్చి 01, మన సాక్షి :**

పదో తరగతి పరీక్షలో ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణుడు కావాలని, కంగ్టి మండలంలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలనే ప్రధాన లక్ష్యంతో అన్ని ఉన్నత పాఠశాలల్లో సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం చదువుకునే విధంగా ఫోన్ చేసి వారిని ప్రోత్సహిస్తున్నారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు పది పరీక్షలు జరుగనున్నాయి. పాఠశాల తరగతులకు అదనంగా రెండు గంటలపాటు ప్రత్యేక పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడూ నివృత్తి చేస్తున్నారు. విద్యార్థులకు పరీక్షలపై భయాం దోళనలు తొలగిస్తున్నారు. విద్యార్థులపై తల్లిదండ్రులు కూడా దృష్టి సారించాలని, ఇంటి వద్ద చదువుకునేలా చూడాలని చెప్తున్నారు.

### శతశాతం కోసం ప్రత్యేక తరగతులు



మండలంలో 382 మంది విద్యార్థులు 10వ తరగతి చదువుతున్నారు. విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతీ పాఠశాలలో ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. విద్యార్థుల ప్రత్యేక నిర్వహణ సైతం ఎప్పటికప్పుడు పర్యావేక్షిస్తున్నాం. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులు వంద శాతం పాసయ్యేలా కృషి చేస్తాం.

– కంగ్టి ఎంఈవో రహీమొద్దీన్

## రణబాలి నుంచి ఎందయ్యా సామి సాంగ్ విడుదల

టాలీవుడ్ కొత్త జంట రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందనలకి స్పెషల్ సర్‌ప్రైజ్‌ని ఇచ్చారు రణబాలి మేకర్స్. వీరిద్దరూ జంటగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రణబాలి'. ఈ సినిమాలో విజయ్ 'రణబాలి'గా, రష్మిక 'జయమ్మ'గా నటిస్తున్నారు. ఇటీవల వివాహబంధంలోకి అడుగుపెట్టిన వీరికి చిత్రబృందం స్పెషల్ సర్‌ప్రైజ్‌ని ఇస్తూ.. చిత్రంలోని రొమాంటిక్ మెలోడీ 'ఎందయ్య సామి' పాటను విడుదల చేశారు. ప్రముఖ సంగీత ద్వయం అజయ్-అతుల్ అందించిన ఈ పాట వినగానే ఆకట్టుకునేలా ఉంది. తెలుగులో 'ఎందయ్య సామి', తమిళంలో 'ఎదయ్యా సామి', హిందీలో 'ఓ మేరే సాజన్' అంటూ ఐదు భాషల్లో ఈ పాటను విడుదల చేశారు. పాటలో విజయ్, రష్మికల మధ్య కెమిస్ట్రీ మునుపటి 'గీత గోవిందం' రోజులను గుర్తు చేస్తోందని అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.




## విష్ణు విన్యాసం మూవీ లీక్ అందుకే త్వరగా విడుదల చేశాం


'విష్ణు విన్యాసం' మూవీ లీక్ అవడం వల్ల చాలా విషయాలు జరిగాయని అందుకే వారం గ్యాప్‌తో తన రెండు సినిమాలు విడుదల చేయాల్సి వచ్చిందని శ్రీవిష్ణు తెలిపారు. ఆయన కథానాయకుడిగా యదునాథ్ మారుతీరావు దర్శకత్వంలో రూపొందిన కామెడీ ఎంటర్‌టైనర్ ఇది. నయన్ సారిక కథానాయిక. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ మూవీ చక్కటి వినోదాన్ని పంచుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీవిష్ణు మాట్లాడారు. 'సినిమా లీక్ అవడం వల్ల షూటింగ్ హడావుడిగా అయిందన్నారు. స్క్రిప్ట్‌లో ఏమైనా మార్పులు చేశారా' అని అడగ్గా, 20 రోజుల పనిని ఏడు రోజుల్లో రాత్రి, పగలూ విరామం లేకుండా చేయాల్సి వచ్చింది. టీమ్ అంతా సహకారం అందించారు. అలా చేస్తేనే ఈ టైమ్‌కు రాగలిగాం. పూర్తి ఎ÷-లానింగ్ లేకుండా ప్రచార కార్యక్రమాలు మొదలుపెట్టాల్సి వచ్చింది. దానివల్లే రెండు సినిమాలు ఒకదాని తర్వాత ఒకటి వచ్చాయి. చెన్నై నుంచి ఈ సినిమాను లీక్ చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేశాం. దీనిపై కేసు నడుస్తోంది. మా నిర్మాతని బ్లాక్ మెయిల్ చేశారు. ఆయనను బెదిరిస్తూ వాళ్లు పెట్టిన సందేశాలు, ఛాంబర్‌కు మేము చేసిన ఫిర్యాదులు అన్నీ మా దగ్గర ఉన్నాయి. భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలు రాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించాలి. ప్రతి రీల్‌కు నిర్మాతను బ్లాక్ మెయిల్ చేశారు. విడుదల ముందురోజు వరకూ ఇదంతా జరిగింది. ఆ విషయంలో నిర్మాత చాలా ఇబ్బందిపడ్డారు. అలాగని మమ్మల్ని ఆందోళనకు గురి చేయలేదు' అని శ్రీవిష్ణు తెలిపారు.నిర్మాత సుమంత్ నాయుడు మాట్లాడుతూ.. 'వరుసగా ఈ సినిమాకు సంబంధించిన వీడియోలను నాకు పంపారు. ఆ సందేశాలు చూడగానే నా భవిష్యత్ కళ్ల ముందు కనపడింది. మా యూనిట్ నుంచే తెలియకుండా సన్నివేశాలు వెళ్లిపోయాయి. మాకు సినిమా క్లిప్‌లను పంపిన నెంబర్‌ను ట్రేస్ చేశాం. ఆ తర్వాత ఛాంబర్‌లో ఫిర్యాదు చేశాం. చాలా మానసిక క్షోభ అనుభవించాం. పరిస్థితి అదుపు తప్పడంతోనే మిగిలిన షూటింగ్ వేగంగా పూర్తి చేసి, ఈ సినిమాను తీసుకురావాల్సి వచ్చింది. అంతేకానీ, 'మృత్యుంజయ్' మూవీకి పోటీగా దీన్ని విడుదల చేయాలన్న ఉద్దేశం మాకు లేదు. ఆ చిత్ర నిర్మాత పరిస్థితిని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా అని అన్నారు.






## హుషారు పిట్టలు నుంచి మంగళస్నానం పాట విడుదల

అన్ను మరియు వాసవి గణెళిషన్ జంటగా నటిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిల్మ్స్ విడుదల చేస్తుండటంతో ట్రేడ్ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన టీజర్‌కు భారీ స్పందన రాగా, తాజాగా ఈ చిత్రం నుంచి 'మంగళస్నానం' అనే హార్ట్ టచింగ్ ఎమోషనల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. పాట ఒక తండ్రి తన కూతురిని ఎంత అల్లారుముద్దుగా పెంచుకుంటారో, ఆమెపై ఎంతటి ప్రాణాన్ని పెట్టుకుంటారో అద్భుతంగా ఆవిష్కరించింది. తండ్రీకూతుళ్ల మధ్య ఉండే విడదీయలేని అనుబంధానికి ఈ గీతం అద్దం పడుతోంది. ఎస్.ఎస్. చిరంజన్ హృద్యమైన సాహిత్యం అందించగా, యోగి సురేష్ మరియు విహా తమ గాత్రంతో ప్రాణం పోశారు. చరణ్ అర్జున్ అందించిన సంగీతం ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పాట విడుదల సందర్భంగా దర్శకుడు బిక్షు మాట్లాడుతూ.. 'తండ్రీకూతుళ్ల మధ్య ఉండే స్వచ్ఛమైన ప్రేమను ఈ పాటలో చూపించాం. ఈ సినిమా కేవలం యువతకే కాదు, తల్లిదండ్రులు కూడా చూడాల్సిన ఒక చక్కని కుటుంబ కథా చిత్రం. నా నిజ జీవితంలో నేను చూసిన యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను రూపొందించాను. యువతకు కావాల్సిన హుషారును ఇస్తూనే, ఒక సరికొత్త థ్రిల్‌ను ఈ సినిమా పంచుతుంది' అని తెలిపారు. నిర్మాత వెంకట్ యాదవ్ మాట్లాడుతూ.. 'సినిమా ప్రథమార్థం అంతా యూత్‌ఫుల్ కంటెంట్‌తో ఎంట్టంల్గ÷న్ చేస్తే, ద్వితీయార్థంలో ఒక మెచ్యూర్డ్ పాయింట్ ఉంటుంది. సమాజంలో బాధ్యతాయుతమైన విషయాన్ని వినోదాత్మకంగా చెప్పే ప్రయత్నం చేశాం. ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూశాక ఒక బాధ్యతను గుర్తిస్తారు. నటీనటులందరూ చాలా సహజంగా నటించారు. కచ్చితంగా ఇది పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం మాకుంది' అని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలో అన్ను, వాసవి గణెళిషన్‌లతో పాటు గోవర్ధన్, సునీత్ మనోహర్,




## మార్చి 6న మృత్యుంజయ విడుదల

టాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ జంటగా నటిస్తున్న ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ 'మృత్యుంజయ' ట్రైలర్ తాజాగా విడుదలై ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచుతోంది. 'మ్యాన్ ఆఫ్ మాసెస్' జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్ర ట్రైలర్‌ను డిజిటల్ ప్లాట్‌ఫామ్ వేదికగా విడుదల చేసి చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. సుకుమార్ శిష్యుడు శ్రీ హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో శ్రీవిష్ణు క్రైమ్ బ్యూరోలో ఉద్యోగం సంపాదించలేకపోయినా, తన టాలెంట్‌తో ఒక సంక్లిష్టమైన మిస్టరీని ఛేదించే ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్‌గా ఒ
పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నాడు.'సామజవరగమన' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ కాంబినేషన్లో వస్తున్న రెండో సినిమా కావడంతో దీనిపై మంచి క్రేజ్ నెలకొంది. కాళ భైరవ సంగీతం, లెజెండరీ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ పనితనం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఇప్పటికే 'విష్ణు విన్యాసం' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న శ్రీవిష్ణు, వారం రోజుల వ్యవధిలోనే మార్చి 6న 'మృత్యుంజయ'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మించిన ఈ చిత్రం సస్పెన్స్ థ్రిల్లర్ ప్రియులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది



## దురంధర్ పార్ట్2 విడుదలకు సిద్ధం

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్: ది రివేంజ్' విడుదలకు సిద్ధమవుతోంది. అయితే ఈ సినిమా రన్ టైమ్ వివరాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సినిమా నిడివి 220 నిమిషాలుగా ఉన్నట్లు సమాచారం. అంటే ఈ చిత్రం దాదాపు 3 గంటల 40 నిమిషాల సుదీర్ఘ రన్ టైమ్‌తో ప్రేక్షకులను అలరించబోతుంది. మొదటి భాగం 3 గంటల 34 నిమిషాలు తో పోలిస్తే ఇది 6 నిమిషాలు ఎక్కువ ఉన్నప్పటికీ, ప్రస్తుత కాలంలో అత్యంత సుదీర్ఘమైన నిడివి కలిగిన చిత్రాల జాబితాలో ఇది ఒకటిగా నిలుస్తోంది.

ఈ చిత్ర కథాంశం విషయానికి వస్తే, మొదటి భాగంలో గ్యాంగ్‌స్టర్ రెహ్మాన్ డకైట్‌ను అంతం చేసిన తర్వాత, హమ్జా అలీ మజారీ పాత్రలో రణవీర్ సింగ్ తన తదుపరి లక్ష్యమైన ఐఎస్ఐ వ్యూహకర్త 'బడే సాబ్' (మేజర్ ఇక్బాల్)ను

ఎలా ఎదుర్కొన్నాడు అనే ఉత్కంఠభరితమైన అంశాలతో ఈ సీక్వెల్ సాగనుంది. రణవీర్ సింగ్‌తో పాటు ఈ చిత్రంలో సంజయ్ దత్, ఆర్. మాధవన్, అక్షయ్ ఖన్నా మరియు అర్జున్ రాంపాల్ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రల్లో నటిస్తుండగా
, సారా అర్జున్ కథానాయికగా నటించింది. ఈ భారీ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. అదే రోజున కన్నడ స్టార్ యాష్ నటిస్తున్న 'టాక్సిక్' కూడా విడుదలవుతుండటంతో బాక్సాఫీస్ వద్ద ఈ రెండు భారీ చిత్రాల మధ్య గట్టి పోటీ నెలకొననుంది.

## వెంకటప్పనాయుడుగా మోహన్ బాబు

కలెక్షన్ కింగ్ డాక్టర్ మోహన్ బాబు మరోసారి వెండితెరపై తన గంభీరమైన నటనతో అలరించబోతున్నారు. అజయ్ భూపతి దర్శకత్వంలో 'శ్రీనివాస మంగపురం' అనే క్రేజీ ప్రాజెక్ట్ రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో మోహన్ బాబు పోషిస్తున్న 'వెంకటప్పయ్య నాయుడు' పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం నేడు విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో మోహన్ బాబు లుక్ ఎంతో పవర్ ఫుల్ గా, రాజసంతో ఉట్టిపడుతోంది. గర్వం, ధైర్యం కలగలిసిన ఒక గంభీరమైన పాత్రలో ఆయన కనిపించబోతున్నారని చిత్ర యూనిట్ పేర్కొంది. 'మహాసముద్రం', 'మంగళవారం' వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరచుకున్న దర్శకుడు అజయ్ భూపతి, మోహన్ బాబును ఒక సరికొత్త కోణంలో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంతో సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని వెండితెరకి పరిచయం కాబోతుండగా.. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాశా థడాని హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రముఖ నిర్మాతలు అశ్వినీదత్, జెమిని కిరణ్ ఈ చిత్ర నిర్మాణంలో పాలుపంచుకుంటున్నారు.




## స్పిరిట్ నుంచి వివేక్ ఒబెరాయ్ లుక్ విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న హై రేంజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన విలన్ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబేరాయ్ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్న సంగతి తెలిసిందే. 'వన్ బ్యాడ్ హ్యాబిట్ ఇన్ స్పిరిట్ మోడ్' అనే ట్యాగ్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో వివేక్ ఓబెరాయ్ నోట్లో సిగార్‌తో పవర్‌ఫుల్ యాక్షన్ లుక్‌లో కనిపించారు. పోస్టర్‌ను బట్టి ఆయన ఓ డాన్ పాత్రలో కనిపించనున్నట్లు అర్థమవుతోంది. అయితే అదే పోస్టర్‌లో వివేక్ పక్కన కనిపించిన యువతి ఎవరు? అనే చర్చ సోషల్ మీడియాలో మొదలైంది. ఆమె పేరు ఐశ్వర్య దేశాయ్. యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ నుంచి మార్కెటింగ్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఇండో-అమెరికన్ నటి. బాలీవుడ్ చిత్రం 'గల్లీ బాయ్'లో నటించిన ఆమె, 'ర్యాట్ ఇన్ ద కిచెన్' అనే షార్ట్ ఫిల్మ్‌తో మంచి గుర్తింపు పొందారు. ఆ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా అవార్డు కూడా అందుకున్నారు.




ఇప్పుడు 'స్పిరిట్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. పోస్టర్‌లో వివేక్‌తో కలిసి కనిపించడం వల్ల సినిమాలో ఆమెకు కీలక పాత్ర ఉన్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఒక్క పోస్టర్‌తోనే ఆమెకు మంచి క్రేజ్ వచ్చింది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, లుక్స్ ప్రేక్షకుల్లో గూస్‌బంప్స్ తెప్పించాయి. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కీలకపాత్ర పోషిస్తుండగా, సీనియర్ నటి కాంచన కూడా ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ ఇప్పటివరకు చూడని విధంగా ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. మాఫియా బ్యాక్‌డ్రాప్‌తో పాటు పోలీస్ డ్రామా ఎలిమెంట్స్ కూడా ఉండనున్నట్లు టీజర్ సూచిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషలతో పాటు చైనీస్, కొరియన్ సహా పలు విదేశీ భాషల్లో వచ్చే ఏడాది మార్చి 5న విడుదల కానుంది.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.